ప్రజాశక్తి

శుక్రవారం 21 నవంబర్ 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు

ఔట్‌సోర్సింగ్ ప్రతిపాదనలు

వెనక్కి తీసుకోవాలి

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-చీరాల

వర్క్ ఔట్‌సోర్సింగ్ పేరిట మున్సిపల్ కార్మికులపై మళ్లీ ప్రైవేటీకరణ ముప్పు నేపథ్యంలో అన్ని మున్సిపల్ కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటానికి సిద్ధమవ్వాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల్లూరు మున్సిపాలిటీ పరిధిలో వర్క్ ఔట్‌సోర్సింగ్ అమలుపై ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు కార్మికుల ఐక్య పోరాటం తిప్పికొట్టిందని గుర్తుచేశారు. గతంలో 2014-19లో టిడిపి ప్రభుత్వం జీవో 279 ద్వారా కార్మికులను మున్సిపాలిటీల నుండి గెంటివేయాలని చూసినప్పుడు నాలుగున్నరేళ్లు నిరంతర పోరాటం చేశామన్నారు. ఆ పోరులో ఐదుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారని, వందలాది మందికి లాఠీ దెబ్బలు తగిలాయని, 250 మందికిపైగా జైలుపాలయ్యారని తెలిపారు. ఆ సమయంలో ఆరు నెలల్లో వైసిపి ప్రభుత్వం వర్క్ ఔట్‌సోర్సింగ్‌ను ఉపసంహరించుకోవడానికి కార్మికుల పోరాటమే కారణమైందని అన్నారు. ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తికాకమునుపే అదే విధానాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. నెల్లూరులో ప్రభుత్వ అణచివేతను ఎదుర్కొని కార్మికులు ▶ 3లో

కౌలు రైతులకు

మళ్లీ మొండిచెయ్యి..

- అన్నదాత సుఖీభవ.. పిఎం కిసాన్ లబ్ధి శూన్యం
- జిల్లాలో 2 లక్షల మంది కౌలు రైతులు
- పొలం ఎవరి పేరుతో ఉంటే వాళ్లకే సొమ్ము
- సాగులో కౌలు రైతులు.. భూ యజమానులకు లబ్ధి



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మళ్లీ కౌలు రైతులకు మొండిచేయి చూపారు. వ్యవసాయం పండుగలా మార్చుతామని చెబుతున్న రాష్ట్ర పాలకులు నిజంగా వ్యవసాయం చేసే రైతులకు మాత్రం పూర్తిస్థాయిలో న్యాయం చేస్తున్నారా? అన్నదాత సుఖీభవ అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. పిఎం కిసాన్ పథకం పేరుతో కేంద్రం ఇచ్చే పెట్టుబడి సాయం నిజంగా సాగులో ఉన్న రైతులకే చెందుతుందా? అంటే సగం చెందడం లేదనే చెప్పాలి. ఎందుకంటే ఇప్పుడు సాగులో సగం విస్తీర్ణంలో కౌలు రైతులున్నారు. కౌలు రైతుల సంఖ్య రానురానూ పెరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంలో వచ్చిన మార్పులు కూడా ఇందుకు కారణం. సన్న, చిన్నకారు రైతులు కూలి పనులు చేసుకునే పేదలు కూడా ఇప్పుడు గౌరవంగా బతికేందుకు ఆ కష్టాన్ని కొంత భూమి కౌలుకు తీసుకుని చేసుకుంటున్నారు. అయితే ఇంత కష్టపడి సాగులోకి వచ్చిన కౌలు రైతులకు పెట్టుబడి సాయాలు అందడం లేదు. ఎండమావుల్లాగే ఉన్నాయి. ఎందుకంటే నిబంధనల ప్రకారం భూయజమానులకే ఈ సొమ్ము వారి ఖాతాల్లోకి వేస్తున్నారు. సాగులో ఎవరున్నారనే విషయం పరిగణలోకి తీసుకోవడం లేదు. కౌలు విధానం ఎప్పటినుంచో ఉంది. అంతా తెలిసినా అధికారులు మాత్రం ఏమీ చేయలేకపోతున్నారు. కౌలు రైతులకు వారి పేరున భూమి గానీ, ఏ హక్కు పత్రాలు గానీ లేనందున ఏ సాయం అందడం లేదు. గతంలోనూ ఇదే జరగ్గా ఇప్పుడూ కొనసాగుతోంది. జిల్లాలో పొగాకు, వరి, శనగ, పత్తి, మిర్చి తదితర పంటల సాగులో 2 లక్షల మందికి పైగా కౌలు రైతులున్నారు. వీరికి తాజాగా అమలు చేసిన అన్నదాత సుఖీభవన, పిఎం కిసాన్ పథకం కింద పైసా కూడా సాయం అందలేదు. ఇదే కాకుండా ప్రభుత్వాల నుంచి ఏ సాయాలూ రావడం లేదు. బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. అంతా ప్రైవేటు అప్పుల పెట్టుబడులతోనే కౌలు సాగు నడుస్తోంది. జిల్లాలో 2,31,383 మంది రైతులకు 46 కోట్లా 27 లక్షలా 66 వేల రూపాయలు ▶ 3లో



మంత్రి నారాయణతో మాట్లాడుతున్న దామచర్ల

మెప్మాలో అవినీతిపై

విజిలెన్స్ విచారణ చేయించండి..

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రికి ఎమ్మెల్యే దామచర్ల వినతి

▶ 2లో

కోడిగుడ్డు @ 8



ప్రజాశక్తి-చీమకుర్తి

కోడిగుడ్డు ధర ఆకాశాన్నంటుతోంది. గుడ్డు కొనాలంటేనే వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. కోడిగుడ్డు రేటు ఒక్కసారిగా ఆరు రూపాయల నుంచి ఎనిమిది రూపాయలకు ఎగబాకింది. చీమకుర్తి ప్రాంతానికి గుంటూరు, నెల్లూరు, తెలంగాణ జిల్లాల నుంచి కోడిగుడ్లు దిగుమతి అవుతాయి. స్థానికంగా ఉండే హోల్‌సేల్ వ్యాపారులు కొంత లాభం వేసుకుని అమ్ముతుంటారు. అయితే గత ఐదు రోజులుగా ఒక్కసారిగా రేట్లు విపరీతంగా పెరిగాయి. హోల్‌సేల్ దుకాణాల్లో 100 కోడిగుడ్లు రూ.700కు అమ్ముతుండగా.. చిల్లర దుకాణాల్లో వాటిని ఒక్కోటి రూ.8 వంతున విక్రయిస్తున్నారు. మండలంలోని కొన్ని పల్లెటూర్లలో పది రూపాయలు కూడా అమ్ముతున్నాయి. ఉత్తరాది రాష్ట్రాలలో చలి తీవ్రత పెరగడంతో మన రాష్ట్రం మరియు తెలంగాణ రాష్ట్రాల నుంచి గరిష్ట స్థాయిలో కోడిగుడ్లు ఎగుమతి అవుతున్నాయి. కారణం ఆయా రాష్ట్రాలలో చలి తీవ్రస్థాయిలో ఉండటంతో కోడిగుడ్డు వాడకం ఎక్కువగా ఉంటుంది. దానికి తోడు రేటు కూడా అక్కడ గుడ్డు రూ.30 వరకు పలుకుతుందని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. ఫలితంగా తెలుగు రాష్ట్రాలలో కోడిగుడ్ల ధరలు ఆకాశాన్ని అంటాయి. వ్యాపారులు మాత్రం గతంలోలా వ్యాపారం లేదని చెబుతున్నారు.

ఎస్సీ, ఎస్టీలపై దాడుల విషయంలో

తక్షణమే స్పందించాలి..

అధికారులకు కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశం



మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎస్సీ, ఎస్టీలపై దాడులు, నేరాలు జరిగితే యంత్రాంగం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం జిల్లా స్థాయి పర్యవేక్షణ, నిఘా కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ఎస్సీ, ఎస్టీలకు అత్యాచార నిరోధక చట్టం రక్షణ వలయంగా ఉందన్నారు. చట్టం పక్కాగా అమలయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న ఎస్సీ, ఎస్టీల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంఘటనలు జరిగితే బాధితులైన వారికి న్యాయం చేయాల్సి ఉందన్నారు. జీవో 95 ఆధారంగా బాధితులకు తక్షణమే సహాయక చర్యలు అందించాలన్నారు. పరిహారం, ఉద్యోగం కల్పించడం చట్టం నిబంధనలో ఉందన్నారు. గడిచిన రెండేళ్లలో 152 కేసులలో బాధితులకు రూ.1.44 కోట్లు చెల్లించామన్నారు. 29 కేసులను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారన్నారు. మరో 265 కేసులు కోర్టు పరిధిలోనే పెండింగ్‌లో ఉందన్నారు. గడిచిన మూడు నెలలలో మూడు కేసుల వారు రాజీపడగా.. ఒక కేసులో ముద్దాయిలకు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చిందన్నారు. బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ▶ 3లో

మెప్మాలో అవినీతిపై విజిలెన్స్ విచారణ చేయించండి..

- అభివృద్ధి పనులకు నిధులివ్వండి

- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రికి ఎమ్మెల్యే దామచర్ల వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మెప్మాలో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవినీతిపై లోతైన విజిలెన్స్ విచారణ చేయించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు కోరారు ఒంగోలు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సచివాలయంలో మంత్రి నారాయణను ఎమ్మెల్యే జనార్ధన్ గురువారం కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు .ఈ వసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివద్ధి పనులకు, పోతురాజు కాల్వ, నల్ల వాగు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌కు రావలసిన నిధులు, కాంట్రాక్టర్లకు రావలసిన పెండింగ్ బిల్లులు సుమారు రూ.79 కోట్లు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

బోటు నడిపిన ఎంపీ మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గృహపట్టణ వ్యవహారాల కమిటీ అధ్యయన పర్యటనలో భాగంగా ఒంగోలు ఎంపీ మాగుంట లక్ష దీప్‌లో పర్యటించారు. .గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ టూర్‌లో కమిటీ ఛైర్మన్ అయిన మాంగుట సహచర సభ్యులతో కలిసి పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట లక్షదీప్ సముద్రంలో కాసేపు సరదాగా బోటు నడిపారు.బోటు నడపడం పట్ల ఎంపీ మాగంట శ్రీనివాసులు రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

పబ్లిక్ ప్రకటన

ఇందు మూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగా...

నా క్లయింట్ అయిన ప్రకాశం జిల్లా, మార్కాపురం పట్టణ (డోర్ నెం: 7-662-కె-4-ఎ) కాపురస్తుడు పఠాన్ ఉస్మాన్‌ఖాన్, తండ్రి: లేట్ మహబూబ్‌ఖాన్ గారు ప్రకాశం జిల్లా మార్కాపురం టౌన్‌లోని పూల సుబ్బయ్య కానీలో గల ఇంటి నెం: 1-203-పి.144, ప్లాట్ నెం: 645., ఇంటి నెం: 1-203సి.222, ప్లాట్ నెం: 315, మరియు మార్కాపురం పట్టణంలోని 7వ వార్డులో ఇంటి నెం: 7-662-కె-4-ఎ, సర్వే నెం: 304. అను మూడు నివాస గృహములకు యజమాని అయి ఉన్నాడు. పై మూడు నివాస గృహాలు నా క్లయింట్ యొక్క స్వార్జితపు ఆస్తులై ఉన్నవి. కానీ కొందరు నా క్లయింట్‌కు గిట్టని వారు సదరు ఆస్తులను మోసపూరితంగా ఇతరులకు విక్ర యించుటకు లేదా తాకట్టు పెట్టుటకు దొంగ దస్తావేజులు సృష్టించి సదరు ఆస్తులను విక్ర యించుటకు ప్రయత్నించుచున్నారని నా క్లయింట్‌కు తెలియవచ్చినది. నా క్లయింట్ సదరు ఆస్తులను ఇతరులు ఎవరికైనా విక్రయించుట గానీ, తాకట్టు పెట్టుట గానీ చేయరు. కావున మోస పూరితంగా ఎవరైననూ నా క్లయింట్ తాలూకు ఆస్తుల గురించి అమ్ముటకు గానీ, తాకట్టు పెట్టుటకు గానీ ప్రయత్నించినచో సదరు వ్యక్తులకు నా క్లయింట్ తాలూకు పైన తెలిపిన ఆస్తులపై ఎలాంటి హక్కులు కలగవని, మోసగాళ్ల చేతిలో మోసపోవద్దని ప్రజలందరికీ తెలియజేయడమైనది.

ఇట్లు
సయ్యద్ అలిజహీర్,
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ ఫ్యామిలీ మరియు ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో: ఒంగోలు

AS No : 45/2023

బిట్వీన్
పద్మనాభుని పుష్పవల్లి మరియు ఇతరులు
.... అప్పీలెంట్లు
మరియు
శ్రీ సాయి కైలాస జ్యువెలరీ
Rep by బచ్చు పద్మావతి మరియు ఇతరులు
.... రెస్పాండెంట్లు

To

R6) బొగ్గవరపు ఏడుకొండలు S/o సుబ్బారావు, వయస్సు 43 సం.లు, హిందు. R/o బూసరపల్లి గ్రామము, చీమకుర్తి మండలము, ప్రకాశం జిల్లా.

పై కోర్టు వారు మీకు అనేక పర్యాయములు నోటీసులుపంపియున్నను మీరు తీసుకొనక కాలయాప నచేయుచున్నందున కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తము వాయిదా వేయడమైనది తేది : 26-11-2025న ఉదయం 10.30 లకు మీరు గానీ, మీ తరుపున మీ ఏజెంటు ద్వారా గాని పై తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను లేని యెడల కేసును మీ పరోక్షమున తీర్మానించదరని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 522/2024

బిట్వీన్
బూదాల అంకయ్య ...... వాది
వర్సెస్
పొలిచెర్ల రవి .... ప్రతివాది
టు,
పొలిచెర్ల రవి, తండ్రి: పెద్దన్న,
వయసు: 26 సం॥లు, హిందూ, వ్యాపారం,
నివాసం: లక్ష్మక్కపల్లి గ్రామం, తర్లుపాడు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు దావా నిమిత్తం ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు పేపర ప్రకటన ద్వారా మీకు నోటీసు ఆర్డర్ వేసియున్నారు. మీ హాజరు నిమిత్తం వాయిదా తేదీ: 28-11-2025న ఉన్నది. మీరు ఆ రోజు ఉదయం 10:30 గంటలకు స్వయముగా గానీ, మీ తరపు వకీలు ద్వారా గానీ హాజరై ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు శ్రీ కోర్టు వారు తీర్మాణం చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 28-11-2025

డూమావత్ చిన్న కోటేనాయక్
వాది తరపు అడ్వకేట్, మార్కాపురం.
సెల్: 8464844910.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 476/2024

ఎస్‌కె జమిలున్ అలియాస్ జమ్మలిన్ ..వాది
వర్సస్
ఎస్‌కె మస్తాన్ అలియాస్ షేక్ మస్తాన్ ..ప్రతివాది

To,

ప్రతివాది చిరునామా
ఎస్‌కె మస్తాన్ అలియాస్ షేక్ మస్తాన్
తండ్రి ఎస్‌కె ఖాసీం పీరా, వయస్సు 52 సం.లు,
ముస్లిం, ఇనుము వ్యాపారం, వాసవి కళ్యాణ
మండపం దగ్గర, నటరాజ్ థియేటర్, గిద్దలూరు
పట్టణం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పైనెంబరు దావాలో వాది మీనుండి దావా పరిహారం రాగోరి పైదావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ:28-11-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పైకోర్టులో హాజరై మీ ఆక్షేపణ లుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 20-11-2025 ఇట్లు

శ్రీ భూపని వెంకటేశ్వర రావు,
వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : KANDUKUR
H.M.O.P.No. 169/2022

Chennamsetty Naga Sukanya @ Sukanya - Petitioner
Vs
Chennamsetty Balakrishna - Respondent

To,
Chennamsetty Balakrishna,
S/o **Pullaiah,** 8/268, Arunodaya Street, Arunodaya School Back Side, Kothapeta, Kanigiri Village & Mandal, Prakasam District, A.P.

అయ్యా,

పై నెంబరున పిటిషనరు మీ మీద పిటీషన్ పరిహారముల నిమిత్తం పిటీషన్ దాఖలు చేసినందుకు మీకు నోటీసు నిమిత్తం **తేది: 25-11-2025** కి వాయిదా వేసియున్నారు. వాయిదా రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా : 25-11-2025
కందుకూరు.

(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వై.సాంబశివరావు
పిటిషనర్ తరపు అడ్వకేట్
కందుకూరు-523105,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

Arb.E.P.NO. 424/2024
IN
Arb Case.NO.2/2016

M/S ది వాటర్ బేస్ లిమిటెడ్ rep by its duly authorised signatory,
జిట్టా వెంకట శ్రీధర్‌రావు...D.H.R/PETITIONER
Vs
1) Mr. నక్కా కృష్ణా రెడ్డి (died) వగైరాలు
...J.D.RS/RESPONDENTS

To.

2 to 4 J.D.Rs/2 to 4 RESPONDENTS

R2) నక్కా కనకమ్మ w/o లేట్ నక్కా కృష్ణా రెడ్డి, R/o 4th లైన్, బజార్ స్ట్రీట్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా.

R3) నక్కా అనిత D/o లేట్ నక్కా కృష్ణా రెడ్డి, R/o 4th లైన్, బజార్ స్ట్రీట్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా,

R4) నక్కా అశోక్ S/o లేట్ నక్కా కృష్ణా రెడ్డి, R/o 4th లైన్, బజార్ స్ట్రీట్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా..

పై నెంబరు Arb.E.P.NO.424/2024 IN Arb case.No.2/2016పిటిషన్‌లో రెస్పాండెంట్స్/ JDRs అయిన మీకు ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా పైనెంబరు పిటీషన్ Arb. E.P.No. 424/2024 IN Arb.case.No. 2/2016 లో మీ హాజరు నిమిత్తం తేది 15-12-2025 నకు వాయిదా కలదు. కనుక ఆ రోజు ఉదయం 10-30 గంటలకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ లాయరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల పై నెంబర్ Arb.E.P.NO.424/2024 IN Arb.case. No.2/2016 పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించెదరు

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 15-12-2025

ఇట్లు
పెంద్యాల శివహరి B.A,L.,B.L
అడ్వకేట్,
ఒంగోలు, ప్రకాశం జిల్లా,

నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు 3వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 452/2025
in
A.S.No :169/2018

Between:
షేక్ ఉస్మాన్ వగైరా ....పిటిషనర్స్
V/s
షేక్ గాలిబ్ సాహెబ్ వగైరా ..... రెస్పాండెంట్స్

To

R13) షేక్ షమా, W/o మహమ్మద్ వసీం అక్రమ్,
వయసు 29 సం.లు, ముస్లిం,
R/o డోర్ నెం.8-522(4), పండరీపురం,
2వ లైను, స్వాతి కళ్యాణ మండపం దగ్గర,
ప్రకాశం జిల్లా, ఒంగోలు DMC.

పై నెంబరు పిటిషనును, పిటిషనర్లు పిటిషన్ పరిహారం కొరకు దాఖలు చేయగా,సదరు పిటిషనులో మీ హాజరు నిమిత్తం శ్రీకోర్టువారు ది25-11-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు స్వయముగా గాని, లేదా వకీలు ద్వారా గాని శ్రీ కోర్టునందు ది25-11-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణ తెలియజేయని ఎడల, పైపిటిషనును మీపరోక్షమందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి అనుమతితో //

వాయిదా తేదీ: 25-11-2025.

ASADI SATYANARAYANA
ADVOCATE,
Door No. 13-17-Gopal Nagar,
KOTHAPET ,Vetapalemem Mandal

నోటీసు

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S No: 391/2023

బిట్వీన్ :-
సైకం రజని, ...వాది
V/s
కొక్కిలిగడ్డ సుబ్బారావు ....ప్రతివాది

To

కొక్కిలిగడ్డ సుబ్బారావు S/o భాస్కర రావు
వయస్సు 35 సం., హిందువు మాస్సన్ మేస్త్రి
రెసిడెంట్ ఆఫ్ లంక వేణిదిబ్బ, గంగడపాలెం
గ్రామం, రేపల్లె మండలం. బాపట్ల జిల్లా.

పై నంబరు దావాలో వాది ప్రామిసరీ నోటు బాకీ వసూలు చేయు నిమిత్తం కొరకు కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. పైదావాలో అనేక పర్యాయాలు సమన్లు పంపినప్పటికీ మీరు ఉద్దేశ పూర్వకముగా తీసుకోనందున పత్రికా ప్రకటన ద్వారా సమన్లు జారీ చేయుటకు శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు.ది : 24-11-2025 న మీరు స్వయముగా గాని మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు నందు ఉదయం 10:30 నిమిషములకు కోర్టుకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోగలరు.లేని యెడల మీ పరోక్షము నందు సదరు దావా తీర్మానింప బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేదీ : 24-11-2025

స్థలం : చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
పల్లగొర్ల బాలసుబ్రహ్మణ్యం,
షేక్ మహమ్మద్ షా, అడ్వకేట్స్,
స్టేషన్ రోడ్ చీరాల,
బాపట్ల జిల్లా.
Cell : 9550940224

నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు 3వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 453/2025
in
A.S.No :169/2018

Between:
షేక్ ఉస్మాన్ వగైరా ....పిటిషనర్స్
V/s
షేక్ గాలిబ్ సాహెబ్ వగైరా ..... రెస్పాండెంట్స్

To

R13) షేక్ షమా, W/o మహమ్మద్ వసీం అక్రమ్,
వయసు 29 సం.లు, ముస్లిం,
R/o డోర్ నెం.8-522(4), పండరీపురం,
2వ లైను, స్వాతి కళ్యాణ మండపం దగ్గర,
ప్రకాశం జిల్లా, ఒంగోలు DMC.

పై నెంబరు పిటిషనును, పిటిషనర్లు పిటిషన్ పరిహారం కొరకు దాఖలు చేయగా,సదరు పిటిషనులో మీ హాజరు నిమిత్తం శ్రీకోర్టువారు ది25-11-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు స్వయముగా గాని, లేదా వకీలు ద్వారా గాని శ్రీ కోర్టునందు ది25-11-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణ తెలియజేయని ఎడల, పైపిటిషనును మీపరోక్షమందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి అనుమతితో //

వాయిదా తేదీ: 25-11-2025.

ASADI SATYANARAYANA
ADVOCATE,
Door No. 13-17-Gopal Nagar,
KOTHAPET ,Vetapalemem Mandal

నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు 3వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 454/2025
in
A.S.No :169/2018

Between:
షేక్ ఉస్మాన్ వగైరా ....పిటిషనర్స్
V/s
షేక్ గాలిబ్ సాహెబ్ వగైరా ..... రెస్పాండెంట్స్

To

R13) షేక్ షమా, W/o మహమ్మద్ వసీం అక్రమ్,
వయసు 29 సం.లు, ముస్లిం,
R/o డోర్ నెం.8-522(4), పండరీపురం,
2వ లైను, స్వాతి కళ్యాణ మండపం దగ్గర,
ప్రకాశం జిల్లా, ఒంగోలు DMC.

పై నెంబరు పిటిషనును, పిటిషనర్లు పిటిషన్ పరిహారం కొరకు దాఖలు చేయగా,సదరు పిటిషనులో మీ హాజరు నిమిత్తం శ్రీకోర్టువారు ది25-11-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు స్వయముగా గాని, లేదా వకీలు ద్వారా గాని శ్రీ కోర్టునందు ది25-11-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణ తెలియజేయని ఎడల, పైపిటిషనును మీపరోక్షమందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి అనుమతితో //

వాయిదా తేదీ: 25-11-2025.

ASADI SATYANARAYANA
ADVOCATE,
Door No. 13-17-Gopal Nagar,
KOTHAPET ,Vetapalemem Mandal

వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయము, కూచినపూడి,
ప్రధాన కార్యాలయము, నిజాంపట్నం.

ఆర్.సి. నెంబరు 43/2025. **తేది:20-11-2025**

బహిరంగ వేలం ప్రకటన

వ్యవసాయ మార్కెట్ కమిటీ, కూచినపూడి సబ్-యార్డ్, నిజాంపట్నం నందు కమిటీ వారిచే నిర్మించబడిన షాపులను గ్రౌండ్ ఫ్లోర్ నందిలి 8 షాపులు మరియు నిజాంపట్నం ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న 2 షాపులు వెరశి మొత్తము 10 షాపులకు అద్దె ప్రతిపాదికన కేటాయించేందుకు గల బహిరంగ వేలము ప్రధాన కార్యాలయము, నిజాంపట్నం నందు తేది. 25-11-2025 అనగా మంగళవారం ఉదయం 11:00 గంటలకు శ్రీయుత ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, విజయవాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడును.

కావున ఆసక్తి గలవారు ది:22-11-2025 నుండి 25-11-2025 ఉదయం 10:30 గంటల లోపుగా బహిరంగ వేలం షెడ్యూలును రూ.500/-లు చెల్లించి పొందగలరు. సదరు షెడ్యూలుతో పాటుగా , కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ కూచినపూడి (Secretary Agrl. Market Committee, Kuchinapudi) వారి పేరున రూ.5,000/-ల డి.డి.ను ఆక్షన్ డిపాజిట్‌గా చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును.వివరముల కొరకు కార్యదర్శి వారి మొబైల్ నెం.9182361445కు గాని ప్రధాన కార్యాలయము, నిజాంపట్నం నందు కార్యాలయపు పనివేళలలో గానీ సంప్రదించగలరు.

స్థలము: నిజాంపట్నం. సం /-ఏ.ఏ.భాస్కరరెడ్డి, ప్రథమ శ్రేణి కార్యదర్శి,
తేది: 20-11-2025. వ్యవసాయ మార్కెట్ కమిటీ, కూచినపూడి.

గమనిక :-వ్యవసాయమార్కెట్ కమిటీ, కూచినపూడి వారి నియమ నిబంధనలకు లోబడి.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-వెలిగండ్ల

వీఆర్‌ఏలకు పేస్కేలు అమలు చేయాలని, అర్హులకు విఆర్‌ఓగా ప్రమోషన్ ఇవ్వాలని, అక్రమ డ్యూటీలను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ధర్నాలో భాగంగా గురువారం వెలిగండ్ల మండల తహశీల్దార్ ఎం.వాసుకి డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చాక జీతాలు పెరుగుతాయని, ప్రమోషన్లు అమలు చేస్తారని, వీఆర్‌ఏలు ఆశించారని, కానీ గత 16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి వీరబోయిన అంకయ్య, మండల కమిటీ సభ్యులు ఈర్ల పోలయ్య పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని హనుమంతునిపాడు తహశీల్దార్ నాగూర్ మీరాకు వీఆర్‌ఏ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. తొలుత తహశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్‌ఏలు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ సంఘం నాయకులు మౌలాలి మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ సక్రమంగా కొనసాగాలంటే గ్రామంలో వీఆర్‌ఏ తోడ్పాటు లేకుండా అసాధ్యమని గుర్తించాలని తెలిపారు. అలాంటి వీఆర్‌ఏల పట్ల నిర్లక్ష్యం వీడి సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వీఆర్‌ఏ చేసే పోరాటంలో తమ సంఘం అండగా నిలుస్తుందని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, నారాయణ, అచ్చయ్య, ప్రభాకర్, ప్రభుదాసు పాల్గొన్నారు.



వెలిగండ్లలో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పామూరు: రెవెన్యూ సహాయకులకు పేస్కేల్ అమలు చేయాలని, ప్రమోషన్లు,, కారుణ్య నియామకాలు చేపట్టాలని, అదనపు డ్యూటీలు రద్దు చేయాలని కోరుతూ పామూరు తహశీల్దార్ వాసుదేవరరావుకు గురువారం వీఆర్‌ఏల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి నారాయణమ్మ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుంచి పోరాటాలు నిర్వహిస్తున్న వీఆర్‌ఏల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే వీఆర్‌ఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం భవిష్యత్తులో ఉద్యమాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు రసూల్ బి, ట్రెజరర్ షేక్ మస్తాన్, శ్రీనివాసరెడ్డి, రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కె.మాల్యాద్రి, డి.కొండమ్మ, ఇమ్మానియేల్ పాల్గొన్నారు.



పామూరులో వినతిపత్రం అందజేస్తున్న వీఆర్‌ఏలు

సీఎస్‌పురం రూరల్: వీఆర్‌ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ నాగూర్ వలి, షేక్ కాజా రసూల్ కోరారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని వీఆర్‌ఏలు గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ డిపార్ట్మెంట్‌లో తాము సుదీర్ఘ కాలం నుంచి తక్కువ వేతనం తీసుకుంటూ, దిగువ స్థాయిలో పనిచేస్తూ ప్రజలతో నిత్య సంబంధాలు కొనసాగిస్తున్నామన్నారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ పద్మనాభంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల రామలింగయ్య, షేక్ మౌలాలి, జెవి నారాయణ, షేక్ మస్తాన్, ఎస్ గురవయ్య, కె కృష్ణవేణి, కె రేవతి, షేక్ బిబి తదితరులు పాల్గొన్నారు.

కత్తితో దాడి.. వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల



మృతి చెందిన అంకన్న

ఘర్షణలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్దమంతనాల చెంచుగూడెంలో గురువారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. ఆర్తి అంకన్న(25) భార్య కొండమ్మకు ఒక నెల వయసు పాప ఉంది. అయితే బాలింత అయిన కొండమ్మకు అంకన్న పెద్దనాయన కుమారుడైన ఆర్తి నాగన్న మద్యం తాగిస్తున్నాడు. గమనించిన అంకన్న తన భార్యకు ఎందుకు మద్యం తాపిస్తున్నావని నాగన్నను ప్రశ్నించాడు. దీంతో ఇరువురి మధ్య వాదన జరిగింది. కోపోద్రిక్తుడైన నాగన్న కత్తితో అంకన్నను గుండెపై పొడవడంతో మరణించాడు. అంకన్న మృతదేహాన్ని దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతదేహాన్ని డీఎస్పీ నాగరాజు, సీఐ అజయ్‌కుమార్, ఎస్‌ఐ వి.మహేష్ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బూరేపల్లిలో చైన్ స్నాచింగ్

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని బూరెపల్లి గ్రామంలో గురువారం ఉదయం చైన్ స్నాచింగ్ ఘటన చోటుచేసుకుంది. ఎస్సై వెంకట సూర్య వివరాల ప్రకారం.. పారిశ్రామిక వాడ సమీపంలోని బూరేపల్లి పునరావాస కాలనీకి చెందిన వృద్ధురాలు రావిపాటి వెంకటరత్నం తన ఇంటిముందు బ్రష్ చేసుకుంటుంది. అదే సమయంలో దుండగుడు మోటార్ సైకిల్‌పై వచ్చి ఆమె మెడలోనీ గొలుసు లాక్కుని పరారయ్యాడు. వెంటనే బాధితురాలు మద్దిపాడు పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్సై వెంకట సూర్య తన సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టారు.



ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న భవన నిర్మాణ రంగ కార్మికులు

భవన నిర్మాణ కార్మికుల

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-కనిగిరి

భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం సిఐటియు ఆధ్వర్యంలో కనిగిరి ఆర్డీవో కార్యాలయం ఎదుట భవన నిర్మాణ రంగ కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పీసీ కేశవరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గతంలో మంజూరైన పథకాల లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాలని కోరారు. ఉచిత ఇసుక హామీ అమలు చేయాలని, జిల్లాలో వాగు పరివాహక ప్రాంతాల నుండి ట్రాక్టర్ల ద్వారా ఎర్ర ఇసుక తీసుకొచ్చుకునేందుకు అనుమతి ఇవ్వాలన్నారు. అర్హులైన భవన నిర్మాణ కార్మికులను పథకాల లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకు అర్జీలు తీసుకోవాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ కోసం వసూలు చేసిన సెస్‌ను కార్మికుల సంక్షేమానికే ఖర్చు పెట్టాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన భవననిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి పెన్షన్ 10000 రూపాయలు ఇవ్వాలని, భవన నిర్మాణకార్మికుల గృహనిర్మాణాలకు సంక్షేమబోర్డు ద్వారా సబ్సిడీతో కూడిన లోన్లు ఇవ్వాలన్నారు. భవన నిర్మాణకార్మికులందరికి గుర్తింపుకార్డులు ఇవ్వాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు పి.నరేంద్ర, ఆర్.ఏడుకొండలు, వెంకటయ్య, మాలాద్రి, నరసింహ, రమణయ్య, ధనమ్మ, చిన్నమ్మి, రూపియ, వెంకటరమణ, సుజాత, లక్ష్మీదేవి, తులసమ్మ, ప్రమీల, కుమారి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలపై దాడుల విషయంలో తక్షణమే స్పందించాలి..

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించారు. ఆ కేసులలో బాధితులు ఉద్యోగానికి అర్హులైతే వారి వివరాలను తక్షణమే సిద్ధం చేయాలన్నారు. ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలన్నీ గూగుల్ షీట్లో పొందుపరచాలని సూచించారు. పోలీసుల దర్యాప్తులో జాప్యం ఉండరాదన్నారు. బాధితులైన వారికి తక్షణమే న్యాయం చేయడం చట్టం బాధ్యతగా ఆయన వివరించారు.

సఫాయి కర్మచారుల రహిత సమాజం నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. సఫాయి కర్మచారుల జిల్లాస్థాయి నిఘా కమిటీ సమావేశం జరిగింది. ఇప్పటివరకు జిల్లాలో సఫాయి కర్మచారులు నమోదు కాలేదన్నారు. గ్రామ పంచాయతీలు, పట్టణ ప్రాంతాలలో ఆయా శాఖల ద్వారా విచారించినప్పటికీ ఆ వృత్తి మనుగడలో లేదన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం జరగాలని సూచించారు. పంచాయతీలు, పురపాలక సంఘాల ఆర్థిక వనరులు మెరుగుపడాలని చెప్పారు. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడితే అభివద్ధి పనులు మరింత జరిగే అవకాశం ఉందన్నారు. సమావేశంలో డిఆర్‌ఓ జి.గంగాధర్ గౌడ్, కమిటీ కన్వీనర్ రాజదిబోరా, కమిటీ సభ్యులు బి పోతురాజు, భగవాన్ దాస్, వెంకటప్రసాద్, ఆల్ ఫ్రెడ్ రాజ్ సన్ సాల్మన్, డి ఇమ్మానియేల్, యు సుధాకర్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కేసులు ఎత్తేయాలని అగ్రిగోల్డ్ బాధితుల వినతి

ప్రజాశక్తి-టంగుటూరు

మా డబ్బులు మాకిప్పించండి అని నిరసన వ్యక్తం చేసినందుకు మాపై కేసులు నమోదు చేశారని, ఆ కేసులను ఎత్తేయాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి అగ్రిగోల్డ్ బాధితులు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ సంస్థ వల్ల నిండా మునిగి డబ్బులు ఇప్పించాలని నిరసన వ్యక్తం చేసినందుకు ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో 37 మందిపై కేసు నమోదు చేశారన్నారు. ఈ కేసులో ఉన్నవారందరూ చిన్న, సన్నకారు రైతులు, కూలీలు, పేదవాళ్లమే అన్నారు. మాకు డబ్బులు చెల్లించకపోగా మమ్మల్ని కోర్టుల చుట్టూ తిప్పటం వల్ల మేము మానసికంగా బాధపడుతున్నామని వాపోయారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి మాపై ఉన్న కేసులను ఎత్తి వేయించి, మాకు రావలసిన డబ్బులు ఇప్పించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వి.మోజెస్, ఎ.కోటేశ్వరరావు, 37 మంది అగ్రిగోల్డ్ బాధితులు కోరారు.

ఔట్‌సోర్సింగ్ ప్రతిపాదనలు వెనక్కి తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

టెండర్లను అడ్డుకున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సంఘీభావ ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడం ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఏలూరు మున్సిపాలిటీలో కూడా వర్క్ ఔట్‌సోర్సింగ్ ప్రయోగం ప్రారంభించడంతో భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా కఠిన పోరాటం తప్పదని హెచ్చరించారు. సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెన్సీ, పిఆర్‌సి జీతాలు, గ్రాట్యుటీ చెల్లింపులు, పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంపు, సంక్షేమ పథకాల అమలు వంటి ప్రధాన డిమాండ్ల కోసం సిఐటియు పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు. ఇతర సంఘాలతో విశాల ఐక్యత ఏర్పడితే పోరాటాలు మరింత బలపడతాయని, గతంలో సిఐటియు ఒంటరిగానే పోరాడి రూ.21 వేల నుండి రూ.24,500 వరకు జీతాలు అమలు చేయించగలిగిందని అన్నారు. ఈ ఏడాది జూలైలో జరిగిన సమ్మెతో ఇంజనీరింగ్ కార్మికుల జీతాల పెంపు సాధ్యమైందని వివరించారు. 2026 జనవరి 4న విశాఖ పట్టణంలో జరగనున్న సిఐటియు అఖిల భారత మహాసభల ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం వసంతరావు, ఎన్ బాబురావు, మున్సిపల్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి గుంటగాని ఇమ్మాన్యుయేల్, యెండ్లూరి సింగయ్య, నూతలపాటి రాజు, కోటేశ్వరమ్మ, మరియమ్మ, నాగరాజు, రాజేశ్వరి, ఏశోధ, దానమ్మ, స్వరూప పాల్గొన్నారు.

కౌలు రైతులకు మళ్లీ మొండిచెయ్యి..

(మొదటిపేజీ తరువాయి)

జమ చేశారు. అదే సమయంలో కౌలు రైతులు కూడా రైతులతో సమానంగా జిల్లాలో 2 లక్షల మందికి పైగా ఉన్నారు. ఈ సొమ్ములో సగానికిపైగా కౌలు రైతులకు చెందాల్సి ఉంది. నిజంగా ఎవరు సాగులో ఉన్నారో వారికే ఇస్తే న్యాయం జరిగేది. అలా చేయడానికి రైతులు అంగీకరించడం లేదు. కౌలు రైతుసంఘం ఆందోళన ఫలితంగా గతంలో కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పుడు కౌలు రైతులకు చట్టం చేశారు. గ్రూపులు ఏర్పాటు చేసి బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించే క్రమం మొదలైంది. తర్వాత ఆగిపోయాయి. వైసిపి హయాంలో భూ యజమాని సంతకం ఉంటేనే కౌలు రైతులకు సాయాలు అనే నిబంధన పెట్టారు. దీని వల్ల కూడా కౌలు రైతులు నష్టపోయారు. భూ యజమాని సంతకం ఉంటేనే అనే నిబంధన ఎత్తేస్తామని సిఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఇప్పటికీ ఎత్తేయలేదు. రెండు దఫాలుగా సుఖీభవ, పిఎం కిసాన్ పథకం నిధులు జమ చేశారు. కౌలు రైతులకు మాత్రం మొండిచేయి చూపారు. ఇప్పటికైనా కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే సాయాలు అందేలా చూడాల్సిన అవసరం ఉంది.

సీఐను కలిసిన సెయింట్ మార్క్స్ విద్యార్థులు

ప్రజాశక్తి-పామూరు: విద్యార్థులు ఆటల్లో పాటలు ఎంతో అవసరమైన సీఐ శ్రీనివాసులు సెయింట్ మార్క్స్ విద్యార్థులు గురువారం సీఐను కలిశారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సెయింట్ మార్క్స్ స్కూల్ విద్యార్థులు షేక్ దావూద్ ఇస్మాయిల్, షేక్ ఆయేషాతస్లీమ్‌లను సిఐ మాకినేని శ్రీనివాసరావు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్మెంట్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యం.జయ కుమార్, బాస్కెబాల్ ట్రైనర్స్ పాల్గొన్నారు.



సిఐతో విద్యార్థులు



వినతి పత్రం అందజేస్తున్న కౌలు రైతులు

కౌలు రైతులకు రుణాలివ్వాలి

ప్రజాశక్తి - కారంచేడు

మొంథా తుఫానులో నష్టపోయిన కౌలు రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని కౌలు రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పంట పొలాలు తీవ్రంగా నష్టపోయాయని, నష్టపోయిన రైతులను జాబితాలో చేర్చలేదని పేర్కొన్నారు. అందుకు కారణం ఈ క్రాప్ చేయకూడదని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. విఆర్‌ఒల ద్వారా కౌలు రైతులను గుర్తించి నష్టపరిహారం కౌలు రైతులకు ఇవ్వాలని కార్యదర్శి ద్వారా తహశీల్దారుకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి కొండయ్య, జిల్లా సహాయ కార్యదర్శి పి ఏడుకొండలు, బలరాం, నాగేశ్వరరావు, సుబ్బారావు, ప్రకాశం, ఎస్సయ్య పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న చైర్మన్ సాంబశివరావు

శ్రీనివాసరావు కుటుంబానికి చైర్మన్ మించాల పరామర్శ

ప్రజాశక్తి - చీరాల

తెలుగుదేశం సీనియర్ కార్యకర్త జగ్గారపు శ్రీనివాసరావు అకాల మరణం టిడిపికి తీరని లోటని మున్సిపల్ చైర్మన్ మీంచాల సాంబశివరావు అన్నారు. ఇటీవల మృతి చెందిన శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే కొండయ్య, టిడిపి అన్ని వేళలా అండగా ఉంటామని అన్నారు. అనంత రం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.



మాట్లాడుతున్న పంతాని మురళీధరరావు

ప్రతి ఆయకట్టుకు సాగునీరు

ప్రజాశక్తి - రేపల్లె

నీరు లేక రైతులు ఇబ్బంది పడకూడదని అధికారులతో కలిసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిద్దామని కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు సూచించారు. నీటి వినియోగదారుల సంఘం నాయకులు, అధికారులతో ఆయన మాట్లాడారు. చివరి భూములు వరకు సాగునీరు అందించేందుకు కృషి చేయాలని కోరారు. నీటిపారుదల శాఖ ఎఇ సుధాకర్ మాట్లాడుతూ గ్రామాల్లోని వాగులు, మెట్ట పొలాలు బోర్ల ద్వారా నీటి సరఫరా ఆయకట్టు వివరాలు తెలుసుకొని భూగర్భ జలాలు పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఇఇ దీనదయాళ్, నీటి సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.39 లక్షలు

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి హుండీ లెక్కించారు. ప్రత్యేక అధికారిగా కోటప్పకొండ దేవస్థానం సహాయ కమిషనర్, ఇఒ చంద్రశేఖరరావు పర్యవేక్షణలో 3నెలల్లో భక్తులు సమర్పించిన కానుకలు రూ.39,76,504 స్వామివారికి ఆదాయం సమకూరింది. వీటితోపాటు 1540 గ్రాములు వెండి సమర్పించారు. కార్యక్రమంలో దేవస్థానం ఇఒ మదమంచి తిమ్మనాయుడు, ధర్మకర్తల పాలక మండలి చైర్మన్ చుండూరి మురళి సుధాకరరావు, నూతి ప్రసాద్, వెంకటరత్నం, సురేష్, సుబ్బారావు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పంచాయతీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలని, కనీస వేతనాలు అమలు చేయాలని ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. వేటపాలెం మండలంలో పంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం బ్రాహ్మయ్య అధ్యక్షతన సర్వోదయ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు నెలలు తరబడి జీతాలు పెండింగులో వున్నా పంచాయతీ పన్నులతో ముడిపెట్టి జీతాలు ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు. నిరంతరం అశుద్ధిలో పనిచేస్తూ ప్రజలకు సేవ చేస్తుంటే వారి సంరక్షణ చూడాల్సిన భాధ్యత అధికారులకు వుందన్నారు. రాష్ట్ర వ్యాపితంగా పంచాయతీ కార్మికులకు చట్టభద్ద సౌకర్యాలైన పీఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు డివిజన్ నాయకులు ఎన్ బాబురావు మాట్లాడుతూ కార్మికులకు అవసరమైన పనిముట్లు, బట్టలు, చెప్పులు సకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులపై వేధింపులు ఆపాలని, సమస్యలు సానుకూలంగా పరిష్కారం కాకపోతే ఆందోళన తప్పదని అన్నారు. సమావేశంలో సిఐటియు కన్వీనర్ ఎం అయ్యప్పరెడ్డి, కో కన్వీనర్ శ్రీనివాస్, కరి ఆంజనేయులు పాల్గొన్నారు..



మాట్లాడుతున్న కె ఉమామహేశ్వరరావు

పంట నష్టపరిహారం ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - కొల్లూరు

స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సిపిఎం నాయకులు బి సుబ్బారావు అధ్యక్షతన గురువారం జరిగిన సిపిఎం సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి కృష్ణమోహన్ మాట్లాడారు. ఇటీవల వచ్చిన తుఫాను విపత్తు వల్ల మండలంలో రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రభుత్వం స్పందించి కృష్ణ నది వరదలు, తుఫాను వల్ల నష్టపోయిన పంటలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కౌలు రైతులకు న్యాయం చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి పంటలకు ఇస్తామన్నా పెట్టుబడి సహాయం అన్నదాత సుఖీభవలో కౌలు రైతులను విస్మరించడం దారుణమని అన్నారు. కౌలు రైతులకు న్యాయం చేయాలని, పెట్టుబడి సాయం కింద నగదు ఇవ్వాలని, లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరారు. వరి కోతలు వచ్చిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలు పెంచాలని, వరి పంటకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేములపల్లి వెంకట రామయ్య, పి నాగమల్లేశ్వరరావు, టి సురేష్, పి మరియారావు, వి రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎంపిపి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - నిజాంపట్నం

జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య సతీమణి, మాజీ ఎంపీపీ నర్రా నాగమణి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేత అనగాని శివప్రసాద్ ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నర్రా సుబ్బయ్య యువసేన ఆధ్వర్యంలో అభిమానులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కేకును నాగమణి చేతుల మీదుగా కట్ చేయించి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమెకు బీసీ సంక్షేమ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పచ్చపట్ల గంగరాజు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు నర్రా సునీల్, నిజాంపట్నం పీఏసీఎస్ సొసైటీ అధ్యక్షులు నరేష్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు పందరబోయిన శ్రీనివాసరావు, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొనికి వెంకట్రావు, బడుగు శివ రాకేష్, గాలి రాజు, గోపి, లంకె మీరయ్య, నర్రా వెంకటేశ్వర్లు, కన్నెటి శ్రీనివాసరావు, రామకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ఎంపిపి జన్మదిన వేడుకల్లో పలువురు నాయకులు

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

ప్రజాశక్తి - అద్దంకి

పురుగు మందుల విష ప్రభావం మానవ శరీరంపై పడకుండా చూసుకోవాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని గోవాడలో జరిగిన పొలంబడిలో ఆయన మాట్లాడారు. పురుగు మందులు పిచికారీ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. లేకపోతే పురుగు మందు శరీరంపై పడటం వలన చర్మ సంబంధిత వ్యాధులు వస్తాయని చెప్పారు. కళ్ళు, ముక్కు, నోటి ద్వారా మందు లోపలకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు సాగు చేసే పంటలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనవసరంగా రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడటం వలన సాగు ఖర్చులు పెరగడమే కాకుండా రసాయనిక అవశేషాలు కలిగిన ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యం దెబ్బ తింటుందని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన సహాయకురాలు శ్రీలక్ష్మీ, ఎఇఒ కోటేశ్వరరావు, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, నరిశెట్టి రమేష్ బాబు, మాకినేని ఏడుకొండలు, నరిశెట్టి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సబ్సిడీపై శనగల పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

సబ్సిడీ ధరపై రైతు సేవా కేంద్రాల ద్వారా శనగలు పంపిణీ చేస్తున్నట్లు ఎఒ డి సుబ్బారెడ్డి తెలిపారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. క్వింటా శనగల రూ.7,800 కాగా 25శాతం సబ్సిడీ రూ.1,950 పోను క్వింటా రూ.5,850 లకు రైతులకు ఇస్తున్నట్లు తెలిపారు. జేజి12 రకం శనగలు మండలానికి 570 క్వింటాళ్లు అలాట్మెంట్ కాగా ప్రస్తుతం 102 క్వింటాళ్లు వచ్చాయని, కాక్2 రకం శనగలు 526 క్వింటాళ్లు అలాట్మెంట్ కాగా 15 కింటాలు వచ్చాయని తెలిపారు. శనగ పైరు గతేడాది 2,500 ఎకరాల్లో సాగు చేయగా ప్రస్తుతం 5వేల ఎకరాల్లో, మొక్కజొన్న గతేడాది 4 వేల ఎకరాల్లో సాగు చేయగా ఇప్పుడు 6500 ఎకరాల్లో, వరి గత సంవత్సరం 1027 ఎకరాల్లో సాగు చేయగా ప్రస్తుతం 1500 ఎకరాల్లో, పత్తి గత సంవత్సరం 120 ఎకరాల్లో సాగు చేయగా ఈ సంవత్సరం 420 ఎకరాలకుపైగా సాగు చేసినట్లు తెలిపారు. మిర్చి మాత్రం గత ఏడాది 1500 ఎకరాల్లో సాగు చేయగా ఇప్పుడు వెయ్యి ఎకరాల్లో మాత్రమే సాగు చేశారని తెలిపారు. గతేడాది పొగాకు పంటలో నష్టాలు రావడంతో మిగతా పంటల సాగుకు మొగ్గు చూపారని అన్నారు.



మనో గ్రోమోర్ తనిఖీలో ఎఒ, రైతు సంఘం నాయకులు

'మన గ్రోమోర్'లో తనిఖీలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక మన గ్రోమోర్ కేంద్రాన్ని ఎఒ ఎన్ మేరమ్మ గురువారం తనిఖీ చేశారు. రికార్డులు, ఎరువుల స్టాక్ నిల్వలు పరిశీలించారు. రైతులు అందరూ ఎక్కువగా డిఎపి వాడటం వలన కొరత ఏర్పడిందని అన్నారు. మన గ్రోమోర్‌కు మళ్ళీ డిఎపి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. డిఎపి స్టాకు అయిపోయిన విషయం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. 2020, 14:35:14 వంటి మిశ్రమ ఎరువులు కూడా రైతులు వాడుకోవాలని తెలిపారు. సెనగ, మొక్కజొన్న, మిరప తదితర పంటలకు మిశ్రమ ఎరువులు మంచి ఫలితాలు ఇస్తాయని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి రామారావు, రైతు సంఘం ఉపాధ్యక్షులు కె రామ్ కోటేశ్వరరావు ఉన్నారు. వారు మాట్లాడుతూ డిఎపి ఎరువు కొరత ఉందని అన్నారు. డిఎపి వ్యాపారులు ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని తెలిపారు. రూ.1350 బస్తా రూ.1450 ఆ పైన కూడా అమ్ముతున్నట్లు తెలిపారు. రైతులు కూడా ఒక్క డీఏపీ ఎరువే కాకుండా మిగిలిన రకాల ఎరువులు కూడా వాడుకోవాలని సూచించారు. రామారావు మాట్లాడుతూ అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో పంట ఎక్కువ సాగు చేయలేదని, రబి పంటలోనే ఎక్కువ మెట్ట పంటలు వేస్తున్నారని అన్నారు. ఈ విషయం తెలిసి కూడా సరిపడా డిఎపి, యూరియా నిల్వలు అదునులో రైతులకు ఇవ్వకుండా ఇబ్బంది పాలు చేస్తున్నారని అన్నారు. మరో మూడు రోజులు నిల్వలు రైతులకు అందిస్తే ఆ తర్వాత ఇంత వినియోగం ఉండదని తెలిపారు.



మాట్లాడుతున్న ఎస్ఎస్ఎ కోఆర్డినేటర్ సత్యసాగర్

గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

స్థానిక మద్ది సత్యనారాయణ జెడ్పి ఉన్నత పాఠశాల్లో బాలల హక్కుల వారోత్సవాలు గురువారం నిర్వహించారు. సర్వశిక్ష అభియాన్ కో ఆర్డినేటర్ సత్యసాగర్ మాట్లాడారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, బాల్య వివాహాల నివారణ, పోలీసు హెల్ప్ లైన్ 100, చైల్డ్ లైన్ 1098, డ్రగ్స్ వినియోగం, గుడ్ టచ్, బాడ్ టచ్ వంటి కీలక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. హెచ్ఎం బండారు రూత్ మెర్సి జాయ్, సిఆర్పి రామారావు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

బహుమతులు అందజేత

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని అనంతవరంలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు గురువారం బహుమతులు అందజేశారు. ఎంపీపీఆర్ పాఠశాల నుండి టీషి బారాణి, పంచాయతీ కార్యదర్శి బద్దిగం ఉమామహేశ్వరరెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జి విజయ, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, అశ్విని కుమార్ బహుమతులు అందజేశారు. రోజు కొంత సమయాన్ని గ్రంథాలయానికి కేటాయించి నచ్చిన పుస్తకాలు చదువుకోవాలని, ప్రతిరోజు దినపత్రికలు చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. గ్రంథాలయ అధికారి జి కనకదుర్గ మాట్లాడుతూ వారోత్సవాలకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి కేటాయించిన 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలని పిడిఎస్‌యు నాయకులు డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థులు గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్. రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 17 మెడికల్ కళాశాలల్లో గత ప్రభుత్వ హయాంలో ఐదు కాలేజీలు మాత్రమే పూర్తి చేశారన్నారు. మిగిలినవి పూర్తిచేసి తరగతులు నిర్వహించే బదులు, వాటిని ప్రభుత్వ,ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో (పిపిపి) ఇవ్వాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజావ్యతిరేకమని మండిపడ్డారు. నారా లోకేష్ యువగళం యాత్రలో మెడికల్ కళాశాలలను ప్రభుత్వ అధీనంలో నిర్వహిస్తామని ఇచ్చిన హామీకి విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. తాజాగా తీసుకువచ్చిన జీవోలు 107, 108, 590ని రద్దు చేయాలన్నారు. అమరావతి, విశాఖ సహా రాష్ట్రవ్యాప్తంగా వేల ఎకరాల ప్రభుత్వ భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్న ప్రభుత్వానికి, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను అభివృద్ధి చేసేందుకు నిధులు లేవని చెప్పడం వైద్యవిద్యను కార్పొరేట్లకు కట్ట బెట్టేందుకేనని రాజశేఖర్ విమర్శించారు. మెడికల్ కాజీల ప్రైవేటీకరణతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అధికంగా నష్టం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు సిసింద్రీ బాబు, కోటి, సాంసన్, చంద్రశేఖర్, సచిన్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, విద్యార్థులు



ఎస్‌పిని సన్మానిస్తున్న ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు

ఎస్‌పిని కలిసిన గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రకాశం జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్ రాజును చీమకుర్తి ఏరియా గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ సంఘాల నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలులోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ల నాయకులు ఎస్‌పి కలిసి అభినందించారు. గ్రానైట్ ఏరియా పరిస్థితులపై ఎస్‌పి గ్రానైట్ అసోసియేషన్ల సంఘాల నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు మార్నెల్ బుజ్జి, కాట్రగడ్డ రమణయ్య, ఎర్రగుంట్ల శ్రీనివాసరావు, లగడపాటి శ్రీనివాసరావు, ఉదయ్, భవాని ప్రసాదు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజాబాబు

కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

అంబేద్కర్ ఆలోచనలు ప్రతి ఇంటికీ చేరాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. మాదిగ సంక్షేమ పోరాట సమితి (ఎంఎస్‌పిఎస్) ఆధ్వర్యంలో డిసెంబర్ 6న నిర్వహిస్తున్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సభకు సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ రాజాబాబు తన ఛాంబర్‌లో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలు భారతదేశానికి శాశ్వత ప్రేరణ అని తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొనడంలో అంబేద్కర్ ఆలోచనలు మరింత వ్యాప్తి చెందాలని పేర్కొన్నారు. మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సుజన్ మాదిగ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా అంబేద్కర్ వర్ధంతి సభను పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక రంగాల్లో విశిష్ట సేవలందించిన వ్యక్తులకు అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు వెంగళరావు, ఎంఎస్‌పిఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు తేళ్ల జయరాజు, చీమకుర్తి జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, కాకుమాను రవి తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ నుంచి విముక్తికి మార్గం సోషలిజమే : సిపిఎం

ప్రజాశక్తి-దర్శి

దోపిడి, పీడన నుంచి ప్రపంచ మానవాళికి విముక్తి మార్గాన్ని చూపేది సోషలిజమేనని సిపిఎం జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు కె.ఆంజనేయులు, జివి.కొండారెడ్డి తెలిపారు. స్థానిక సుందరయ్య భవనంలో కెవి.పిచ్చయ్య అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రపంచంలో మొట్ట మొదటిసారిగా దోపిడీ రహిత సమానత్వ సమాజం 1917లో సోవియట్ రష్యాలో ఏర్పడిందన్నారు. స్వాతంత్ర్యానంతరం మన దేశాభివృద్ధికి ఆర్థికంగా, సాంకే తికంగా, పారి శ్రామికంగా అనేక విధాల సోవియట్ ప్రభుత్వం అండదండగా ఉందన్నారు. ఆ విప్లవ స్ఫూర్తితో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ దేశంలో దున్నేవానికి భూమి దక్కాలని, ప్రభుత్వ రంగం బలపడాలని, మహిళల అభ్యున్నతి కోసం, అనేక కార్మిక కర్షక ఉద్యమాలు సాగించిందన్నారు. ఇటీవల దర్శిలో నిర్వహించిన సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేసిన దర్శి పట్టణ ప్రజలకు, కార్యకర్తలకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి. ఒడారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



మాట్లాడుతున్న జివి.కొండారెడ్డి

సీనియర్ నాయకులు గోగు వెంకయ్యకు సన్మానం

80 సంవత్సరాల వయస్సులో కూడా గోగు వెంకయ్య కార్మికులు, ప్రజల పక్షాన పోరాడుతున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రంగారావు తెలిపారు. ఆయన త్యాగం, స్ఫూర్తి సిఐటియు కార్యకర్తలందరికీ ఆదర్శం కావాలని కొనియాడారు. ఈ సందర్భంగా గోగు వెంకయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఉప్పు నారాయణ, గర్నిపూడి జాన్‌సామ్యేల్, రైతు నాయకులు పంటా ఏడుకొండలు, బోడపాటి హనుమంతరావు, చిరుపల్లి అంజయ్య, ఆంజనేయులు, యు. నాగరాజు, లక్ష్మీ, రంగమ్మ, జయమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



గోగు వెంకయ్యను సన్మానిస్తున్న నాయకులు

బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడాలి

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

ప్రజాశక్తి-కనిగిరి

బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. కనిగిరి పట్టణంలోని చింతలపాలెం ఎస్‌సి కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ,ఐ సిడియస్, ఎస్ఎస్ఎ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు బాలాజీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం, ప్రపంచ బాలల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ 1989 నంబరు 19న బాలల హక్కుల సదస్సును అసెంబ్లీ ఆమోదించినట్లు తెలిపారు. బాలల హక్కులు ఒప్పందమైన హింస నుంచి రక్షించడానికి, జీవించే హక్కు, ఆరోగ్యం, విద్య, ఆటలు, అనేక బాలల హక్కులను నిర్దేశిస్తుందని తెలిపారు. సిడిపిఒ సరోజిని, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ పిల్లల్లో ఆత్మవిశ్వాసం, సజనాత్మకత, సమాజం పట్ల బాధ్యత పెంపొందించడమే బాలల హక్కు ఉద్దేశ్యమని తెలిపారు. ఉపాధ్యాయుడు బాదుల్లా ఆటపాటలతో పిల్లలను అలరింపజేశారు. అనంతరం బాలల హక్కుల పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుమతి, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, బాలల ప్రతినిధి సంజయ్, ఉపాధ్యాయులు బాదుల్లా, మీనాక్షమ్మ, జ్యోతిదేవి, జ్యోతి, గుడ్ హెల్ప్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

ఇంటర్ పరీక్షల్లో కీలక మార్పులు : ఆర్ఐఒ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఇంటర్ విద్యార్థులపై పరీక్షా భారం తగ్గించేందుకు కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఆర్ఐఒ కె.ఆంజనేయులు తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ పరీక్షా విధానంలో మార్పులు చేస్తూ బోర్డు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. తాజా నిర్ణయం ప్రకారం గణితం (మాథ్స్) ఇప్పుడు ఒకే పేపర్‌గా నిర్వహించబడుతుందన్నారు. ఈ పేపర్‌కి 100 మార్కులు కేటాయించి, కనీసం 35 మార్కులు సాధిస్తే పాస్‌గా పరిగణిస్తారన్నారు. బయాలజీ (బైపీసీ), ఫిజిక్స్, కెమిస్ట్రీ వంటి సైన్స్ సబ్జెక్టులు 85 మార్కులకు మాత్రమే నిర్వహిస్తారని తెలిపారు. వీటిలో ఫస్టియర్ విద్యార్థులు 29 మార్కులు, సెకండియర్ విద్యార్థులు 30 మార్కులు సాధిస్తే పాస్ మార్కులుగా లెక్కిస్తారన్నారు. బోర్డు అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రస్తుతం సెకండియర్‌లో చదువుతున్న విద్యార్థులకు ఈ కొత్త నియమాలు వర్తించవని తెలిపారు. ఇవి వచ్చే ఏడాది నుంచి అమల్లోకి రానున్నాయని పేర్కొన్నారు మొదటి సారి (1 అటెంప్ట్) పరీక్ష రాయనున్న విద్యార్థులు మొత్తం నాలుగు పేపర్లలో కనీసం 35 శాతం మార్కులు సాధించాలన్నారు. ఒక్కో పేపర్‌లో కనీసం 30 శాతం మార్కులు వచ్చినా పాస్ అయినట్లే పరిగణిస్తారని వివరించారు. విద్యార్థుల మానసిక ఒత్తిడి తగ్గించడంతో పాటు విద్యా ప్రమాణాలు నిలబెట్టేలా బోర్డు ఈ మార్పులు చేసినట్లు తెలిపారు.



చుక్కా రామయ్యతో మాంటిస్సోరీ ప్రకాష్‌బాబు


చుక్కా రామయ్యను కలిసిన ప్రకాష్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రముఖ విద్యావేత్త, శాసన మండలి మాజీ సభ్యులు చుక్కా రామయ్యను మాంటిస్సోరీ హైస్కూలు అధినేత పి.ప్రకాష్ బాబు కలిశారు. ఈ సందర్భంగా పి.ప్రకాష్ బాబు మాట్లాడుతూ రామయ్య తనకు దైవ సమానులని తెలిపారు. మాంటిస్సోరీ స్కూల్ భవనాన్ని ఆయన ప్రారంభించారన్నారు. తనను పుత్రవాత్సల్యంతో చూసేవారని తెలిపారు. 100వ పుట్టిన రోజున రామయ్యను కలవడం తన పూర్వ జన్మ సుకతంగా భావిస్తున్నానని ప్రకాష్‌బాబు తెలియజేశారు. రామయ్యను కలిసిన వారిలో బొమ్మల శ్రీనివాస రావు, కొప్పోలు భీమేశ్వరావు తదితరులు ఉన్నారు.

బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ : సింగరాయకొండలో ఈ నెల 23, 24,25 తేదీల్లో అండర్-19 రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్‌కు సంబంధించిన బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ రాజాబాబు గురువారం ఆవిష్కరించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు జిల్లాకు ప్రతిష్టాత్మకంగామారనున్నాయని కలెక్టర్ అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా అండర్-19 సెక్షన్ జిల్లా సెక్రటరీ ఈదర చింపారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అథ్లెటిక్స్ పాల్గొంటున్న ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి జిల్లా యంత్రాంగం సహకరించాలన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీడీలు ఎం. ఆదినారాయణ, శివశంకర్ పాల్గొన్నారు.



సహాయనిధి చెక్కులు అందిస్తున్న నరేంద్రవర్మ

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి - బాపట్ల

సిఎం సహాయనిధి పేద ప్రజల ఆరోగ్యానికి వరం వంటిదని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో 25 మంది అర్హులైన లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం సిఎం సంక్షేమ సహాయ నిధి ద్వారా మంజూరైన రూ14,70,616 విలువ గల చెక్కులు పంపిణీ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు వైద్య ఖర్చులకు సిఎం సహాయ నిధి ద్వారా బాధిత, నిరుపేద కుటుంబాలను ఎంతగానో ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తాతా జయప్రకాష్ నారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షుడు ముక్కామల శివ, బాపట్ల ఎఎంసి వైస్ చైర్మన్ ఏపూరి భూపతిరావు, శివసాంబిరెడ్డి పాల్గొన్నారు.


వసతి గదులకు దుప్పట్లు అందజేస్తున్న దాతలు

దుప్పట్లు బహూకరణ

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి సన్నిధిలో 30 పడకల మారుతి భవన్లో వసతి గదుల్లో ఉండే భక్తుల సౌకర్యార్థం దుప్పట్లు పట్టణానికి చెందన సందిరెడ్డి రమేష్, సందిరెడ్డి కొండలరావు గురువారం దేవస్థానం పాలక మండలి అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకరరావుకు అందించారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆకుల కోటేశ్వరరావు, సుబ్బారావు, మద్దఆంజనేయులు, వెంకటరత్నం, నాగమ్మ పాల్గొన్నారు.

ఇంకొల్లులో నేత్రదానం

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఇంకొల్లులో వత్సవాయి వెంకట రావమ్మ (85) వృద్ధాప్య రీత్యా అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె నేత్రాలు కుటుంబ సభ్యులు దానం చేశారు. గుంటూరు పెద్ద కాకానికి చెందిన శంకర్ నేత్ర వైద్యశాల వైద్యులు వచ్చి రావమ్మ కంటి కార్నియాలు సేకరించారు. కుటుంబ సభ్యులు బాలకృష్ణ, సునీత, పద్మ, లలిత రాఘవ రాజును నేత్రవైద్యశాల వైద్యులు, రోటరీ అవయవ దాన కమిటీ సోమేపల్లి రామ్మోహన్రావు, జట్టి వెంకటేశ్వర్లు అభినందించారు.


రేషన్ డీలర్ల సమావేశం తహశీల్దారు శ్రీనివాసరావు

స్మార్ట్ కార్డులు పంపిణీ చేయాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు

లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు వెంటనే డీలర్లు పంపిణీ చేయాలని ఎమ్మార్వో ఎన్ఎస్వి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో రేషన్ డీలర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. మిగిలి పోయిన స్మార్ట్ కార్డులు నివేదిక తోపాటు తహశీల్దారు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మిగిలిపోయిన స్మార్ట్ కార్డులు అందచేయాలని అన్నారు. అదనపు రేట్లు అమ్మితే చర్యలు తప్పవు అన్నారు. రేషన్ దుకాణాలు అనివార్య పరిస్థితుల్లో తీయకుండా ఉండేవారు ముందుగానే సెలవు అనుమతి తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో దీప్తి, లక్ష్మీకుమారి, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ


ప్రశంసా పత్రాలు అందిస్తున్న బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ


సర్టిఫికెట్లు ఇస్తున్న చీరాల చైర్మన్ మించాల సాంబశివరావు

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక గ్రంథాలయ సొంత భవనం నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తానని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు అద్దె భవనాల్లోనే నిర్వహిస్తున్న గ్రంథాలయానికి నూతన భవనం నిర్మాణానికి అవసరమైన కృషి చేస్తానని అన్నారు. నేటి యువత సెల్ ఫోన్ల పట్ల ఆకర్షితులై పఠనాశక్తిపై దృష్టి పెట్టడం లేదన్నారు. గ్రంథాలయాల్లో విజ్ఞానాన్ని పెంచే అమూల్యమైన పుస్తకాలు ఉన్నాయని అన్నారు. అక్కడ ఉన్న పుస్తకాలు చదువుకొని విజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. ఎవివి స్కూల్ హెచ్ఎం వై సత్యవతి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకొని పుస్తక పఠణాన్ని పెంచుకోవాలని అన్నారు. రోటరీ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎందరో నిరుద్యోగుల జీవితాల్లో గ్రంథాలయాలు వెలుగులు నింపాయని అన్నారు. రచయిత్రి చిల్లర భవానీ దేవి మాట్లాడుతూ గ్రంథాలయాల పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఇతర పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రోత్సాహకాలు, ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ శివాజీ గణేషన్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చాపల సుబ్రహ్మణ్యం, కార్యదర్శి శేషాద్రి నాయుడు, కళ్ళం హరినాద్రెడ్డి, శీలం శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ, బూర్లె రామ సుబ్బారావు, చిత్రకారుడు జివి, కోట వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

చీరాల : విద్యార్థులు, యువతకు వయస్సుతో సంబంధం లేకుండా మేధస్సు అభివృద్ధికి గ్రంథాలయం ఎంతో ఉపయోగపడుతుందని మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మూమెంటోలు అందజేశారు. గ్రంథాలయ అభివృద్ధికి చైర్మన్ రూ.5,116 విరాళం అందజేశారు. అనంతరం మించాల సాంబశివరావును గ్రంథాలయ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో బత్తుల బ్రహ్మారెడ్డి, హైమా హాస్పిటల్ డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు, వలివేటి మురళీ కృష్ణ, మునిరుల్లా ఖాన్, బీరం సుందరావు, కోడూరి ఏకంబరేశ్వరబాబు, యారాసు హేమసుందరావు, సత్రం మల్లేశ్వరావు, తెళంగతోటి శ్యాముల్, అందె మురళీ ప్రసాద్, వదలి రాధాకృష్ణ మూర్తి, హరి ప్రసాద్, గ్రంథాలయ పాలకులు అంగళకుడిటి ప్రసాద్ పాల్గొన్నారు.

కారంచేడు : గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ గ్రంథ పాలకులు ఎం నాగయ్య అధ్యక్షతన బహుమతులు పంపిణీ చేశారు. కారంచేడు పంచాయతీ కార్యదర్శి కె రమేష్, యార్లగడ్డ నాయుడమ్మ హై స్కూల్ హెచ్ఎం సామ్రాజ్యం, రిటైర్డ్ బాటనీ లెక్చర్ కె బుచ్చయ్య పాల్గొన్నారు.

బట్టిప్రోలు : స్థానిక మాటూరు గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు సందర్భంగా ఎంఇఒ నీలం దేవరాజు మాట్లాడారు. వివిధ పోటీల్లో బహుమతులు సాధించిన 26 మంది విద్యార్థులకు ఎంఈఓ చేతులు మీదగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ కలపాల సుభాష్ చంద్రబోస్, విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు గౌహర్ జహాబేగం, ఖలీలుల్ల, నరసింహారావు పాల్గొన్నారు.


రేపల్లె : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని నల్లూరుపాలెం పాఠశాల హెచ్ఎం వివి సుబ్బారావు అన్నారు. నల్లూరుపాలెం గ్రంథాలయంలో వారోత్సవాలు ముగిశాయి. ఈ ఏడాది ఎక్కువ రోజులు గ్రంథాలయానికి వచ్చిన జి మనోజ్ను అభినందించారు. ఎక్కువ రోజులు వచ్చిన జి అవంతిక, బి సంజన, జి అమృత, ఎన్ శరణ్య, జి స్వరూపరాణికి స్కాలర్ షిప్స్ అందజేశారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన చిత్రాలేఖనం, వ్యాసరచన, వకృత్వ, క్యారమ్స్, రంగ వల్లుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

కొల్లూరు : గ్రంథాలయ అధికారి వై రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో వైస్ ఎంపిపి ఎం రాంబాబు, ఉప సర్పంచ్ దూలపూడి గోపాలకృష్ణమూర్తి మాట్లాడారు. పాఠ్య పుస్తకాలతో పాటు గ్రంథాలయంలోని పుస్తకాలు కూడా చదవడం ద్వారా సామాజిక అంశాలపై అవగాహన పెరుగుతుందని అన్నారు. పోటీ పరీక్షల్లో రాణించడం సులభతరం అవుతుందని అన్నారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారం రోజులుగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఈ నికిత, వి ప్రణవి, పి అనిల్ పాల్గొన్నారు.

నిజాంపట్నం : గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, కోకో, రన్నింగ్, కబడ్డీ, లెమన్ స్పూన్, స్కిప్పింగ్ వంటి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వారోత్సవాల ముగింపు సందర్భంగా బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అధికారి ఎన్ విజయలక్ష్మి మాట్లాడారు. పుస్తక పఠనం విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంపొందించడంలో, వ్యక్తిత్వ వికాసాన్ని మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కె.గౌరీ శంకర్, గ్రంథాలయ కమిటీ మెంబర్స్ తాజుద్దీన్, కొల్లిపర శ్రీనివాసరావు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న భట్టిప్రోలు ఎంఈఓ దేవరాజ్


నిజాంపట్నంలో బహుమతులు అందజేస్తున్న దృశ్యం

రెస్టారెంట్లలో ఫుడ్‌సేఫ్టీ అధికారి తనిఖీ

- కనిపించని ఆహార శుభ్రత
- అనుమతులు లేకుండానే నిర్వహణ
- రెస్టారెంట్ నిర్వాహకులకు నోటీసులు


తనిఖీలు చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రణీత్

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలో నిర్వహిస్తున్న రెస్టారెంట్లకు ప్రభుత్వ అనుమతులు లేవని చీరాల డివిజన్ ఫుడ్ సేఫ్టీ అధికారి పి ప్రణీత్ తెలిపారు. అనుమతి లేకుండా నిర్వహించటం నేరమని అన్నారు. వెంటనే లైసెన్సులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పంగులూరులోని మూడు రెస్టారెంట్లను ఆయన గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. రెస్టారెంట్లో ఉండే ఆహార పదార్థాలు, వంటశాల, వంట పాత్రలు, ఫ్రిజ్‌లు, పెరుగు, వంటలో ఉపయోగించే వివిధ రకాల సరుకులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెస్టారెంట్లలో పరిశుభ్రత లేదని అన్నారు. ఈగలు, దోమలు విపరీతంగా ఉన్నాయని అన్నారు. పరిశుభ్రత లేని ప్రదేశాల్లో రెస్టారెంట్లు నడపటం నేరమని అన్నారు. అనుమతులు లేని రెస్టారెంట్ల నిర్వాహకులకు సెక్షన్ 31 కింద షోకాజు నోటీసులు ఇచ్చామని చెప్పారు. రెస్టారెంట్లలో అక్రమంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని అన్నారు. 14 రోజుల్లో లైసెన్సులకు దరఖాస్తు చేసుకొని లైసెన్సులు పొందాలని, లేకుంటే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిసిఐసి బాపట్ల ఇన్చార్జి డి ఇమ్మానియేల్ ఉన్నారు.

గ్రానైట్ డస్ట్ రోడ్డుపై పడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి - బల్లికురవ

నివేసిన స్థలాలు, ఖాళీగా ఉన్న స్థలాల్లో గ్రానైట్ కర్మకారాల నుండి డస్టును తరలిస్తూ నిర్లక్ష్యంగా రోడ్డుపై గ్రానైట్ వ్యర్థాలు పడితే చర్యలు తప్పవని ఎస్ఐ నాగరాజు హెచ్చరించారు. గత రెండు రోజులుగా బల్లికురవలో గ్రానైట్ ఫ్యాక్టరీల నుండి డస్టు తరలించే ట్రాక్టర్ ట్రక్కుల నుండి రోడ్డుపై మట్టి పడిపోవటంతో బస్సులు, లారీలు వచ్చే క్రమంలో దుమ్ము కమ్మేసి, ప్రజలు, వాహన దారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ప్రజల నుండి ఫిర్యాదుల మేరకు సత్వరం స్పందించారు. రోడ్డుపై వాటర్ ట్యాంకుతో నీటిని చల్లించే ప్రక్రియను ఆరంభించారు. కూడలి నాలుగు వైపులా నీటిని చల్లించారు. రోడ్డుపై గ్రానైట్ వ్యర్థాలు పడేవిధంగా ట్రాక్టర్లు నడిపితే చర్యలు తప్పవని, మట్టి తోలుకునేవారు రోడ్డుపై నీటిని చల్లించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.


పుస్తకం అందజేస్తున్న ఎంపిడిఒ స్వరూపరాణి

వయోజనులకు 'అక్షర' ఆంధ్ర

ప్రజాశక్తి - పంగులూరు

చదువు రాని వయోజనులకు అక్షరాలు అందించి వారిదైనందిన జీవితంలో ఉపయోగపడే విధంగా చేయాలని వయోజన విద్య పర్యవేక్షకులు కొణిదెల మనోరంజన్ బాబు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంపై ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, మేడ్స్, వాలంటీర్ టీచర్స్‌కు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు వెళ్లే వయసులో చదువుకు నోచుకోక చదువుకునే వయసు దాటిపోయిన వయోజనులకు ఉపయోగపడేలా చదవటం, రాయటం నేర్పించాలని, అందుకోసం వయోజన విద్య శాఖ కృషి చేస్తుందని చెప్పారు. మండలంలోని వివిధ గ్రామాల సచివాలయాల పరిధిలో 15ఏళ్ల వయసు దాటిన ఉపాధి హామీ శ్రామికుల్లో చదువురాని వయోజనులు 640 మంది ఉన్నట్లు గుర్తించామని అన్నారు. వారి వివరాలు నమోదు చేసుకొని వారికి తమ దైనందిని జీవితానికి ఉపయోగపడేలా చదువు చెప్పేందుకు ప్రతి 10మంది అభ్యాసకులకు ఒక వాలంటీర్ చొప్పున 64 మంది వాలంటీర్ టీచర్లను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఎంపిక చేయబడిన వాలంటీర్ టీచర్లతో పాటు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, మేట్స్‌కు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎపిఒ సంతోషం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంబటి రాంబాబు

ఐక్యమత్యంగా ఉంటూ.. రాజకీయాల్లో రాణించాలి

ప్రజాశక్తి - రేపల్లె

కాపులు ఐక్యమత్వంతో మెలుగుతూ రాజకీయాల్లో రాణించేందుకు అంకితభావంతో ఒకే పార్టీని, ఒకే సిద్ధాంతాన్ని నమ్ముకుని రాజకీయ నాయకులుగా, పాలకులుగా ఎదగాలని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని అరవపల్లిలో కార్తీక వన సమారాధన, కాపు ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ రోజుల్లో మహానాడు నిర్వహించి కాపులను విస్మరించటంతో అదే స్థలంలో కాపు నాయకులు శబదం చేసి కాపునాడు నిర్వహించి ఆనాటి ప్రభుత్వాన్ని కాపు జాతి చీల్చి చెండాడి గద్దె దింపి కాంగ్రెస్‌కు బంపర్ మెజారిటీ ఇచ్చారని అన్నారు. సమావేశంలో వంగవీటి రంగ కుమార్తె వంగవీటి ఆష కిరణ్, మోపిదేవి శ్రీనివాసరావు, కమతం సాంబశివరావు, బచ్చు హనుమంతరావు, గూడవల్లి బాబురావు, గూడపాటి శ్రీనివాసరావు, దామెర్ల రాజారావు, రాసంశెట్టి మహేష్ పాల్గొన్నారు.

రాయితీతో వంట సరుకులు

ప్రజాశక్తి - చిన్నగంజాం

మండలంలోని పొదుపు మహిళా గ్రూపు సభ్యులకు 20 శాతం సబ్సిడీతో వంట సరుకులు అందిస్తామని నరసింహ వెల్ఫేర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు గంగుల నరసింహ చెప్పారు. స్థానిక మార్కెట్ సెంటర్‌లోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ అవకాశాన్ని మండలంలోని పొదుపు గ్రూపు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ అధ్యక్షులు వంకాయలపాటి జాషువా అన్నారు. కార్యక్రమంలో అల్లూరి శివ పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి - అద్దంకి

విద్యుత్ విజిలెన్స్ అధికారుల ఆధ్వర్యంలో పట్టణంలో విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎఇ మస్తాన్ రావు, డిఇఇ దామోదరరావు, మార్టూరు డిఇఇ సురేంద్ర బాబు, విజిలెన్స్ ఎఇ ఎం భాస్కర్, డిఇఇ ఆర్ విజయ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 32 బృందాలతో 2315 సర్వీసులు పరిశీలించారు. తనిఖీల్లో అనుమతించిన లోడు కు మించి వాడుచున్న 90 మందికి రూ.3వేలు, అనుమతించిన కేటగిరిలో కాక వేరే కేటగిరీలో విద్యుత్ వాడుకున్న 8 మందికి రూ.37వేలు అపరాధ రుసుం విధించారు.



ప్యాంట్రి క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

మంచి ఆహారపు అలవాట్లు ఉండాలి

ప్రజాశక్తి - పర్చూరు

ప్రతి ఒక్కరూ మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలని ఉప్పుటూరు ప్రభుత్వ హెూమియో వైద్యులు డాక్టర్ డి.చంద్రశేఖర్ అన్నారు. ప్రపంచ ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో అవగాహన కల్పించారు. క్లోమగ్రంధి అనేది మన దేహంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచడానికి అవసరమైన ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసే వినాలగ్రంథని తెలిపారు. కామెర్లు, రక్తహీనత, బరువు కోల్పోవడం, నీరసం, నిస్సత్తువ వంటి లక్షణాలు ఉంటాయని అన్నారు. క్రమం తప్పని వ్యాయామం, చక్కని ఆహారపు అలవాట్లు, ఎక్కువగా పండ్లు, కూరగాయలు, క్యాబేజీ, బ్రోకలీ వంటివి తీసుకోవడం ద్వారా దేహంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవాలని, దుర అలవాట్లను మానేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నీలం వెంకట రామకృష్ణ పాల్గొన్నారు.

మురుగు కాలువపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరంలో ఎన్టీఆర్ విగ్రహం నుండి యాదవ బజారు ద్వారా బయటికి వెళ్లే ప్రధాన మురుగు కాలువ పూడిపోవడంతో ఆక్రమణకు గురికావటంతో మురుగు పారుదల లేక ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నో ఏళ్ళ క్రితం ఈ మురుగు కాలువ జెడ్‌పి ఉన్నత పాఠశాల నుండి యాదవ బజారు, ఎస్టి కాలనీ, ఉత్తర దళితవాడ ద్వారా పైడమ్మ చెరువు వరకు మురుగు పారుదల అయ్యేది. అది కాలక్రమేణ ఊడిపోవడం ఆక్రమణకు గురికావడంతో మురుగు పారుదల లేక ఎక్కడికి అక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒక దశలో ఈ మురుగు కాలువ ద్వారా జెడ్‌పి ఉన్నత పాఠశాల వెనుక ఉన్న పంట పొలాల్లోని మురుగు కూడా ఈ కాలువ ద్వారానే బయటకు ప్రవహించేది. కాలువ పూడి పోవడంతో మురుగు బయటకు వెళ్లే మార్గం లేక పంట పొలాలు సైతం ప్రతి ఏట అధిక వర్షాలకు ముంపుకు గురై రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ కాలవ పూడిపోయి ఆక్రమణలకు గురి కావడంతో పాఠశాల వెనుక ఉన్న పంట పొలాలు మాత్రమే కాక గ్రామానికి తూర్పు వైపున ఉన్న పంట పొలాలు సైతం ముంపుకు గురవుతున్నాయని రైతులు వాపోతున్నారు.

ఎన్ని నిర్మించిన ప్రయోజనం ఏమిటి ?

గ్రామంలో సచివాలయం1 పరిధిలోని ఈ ప్రధాన మురుగు కాలువ అభివృద్ధి చేయకుండా గ్రామంలో అంతర్గత రహదారుల వెంట ఎన్ని మురుగు కాలువలు కట్టిన ప్రయోజనం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామాల అంతర్గత మురుగు కాలువలను నిర్మించి వాటిని ఇలాంటి ప్రధాన మొరుగు కాలువలో కలిపితేనే మురుగు బయటకు పారుతుందని, లేకుంటే నూతనంగా నిర్మిస్తున్న మురుగు కాలువలో మురుగు నిలబడి దోమలు వృద్ధి చెంది అంటు వ్యాధులకు కారణమయ్యే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతు న్నారు. ఈపాటికే ఎంపీటీసీ నిధులతో సచివాలయం2 పరిధిలో ప్రధాన మురుగు కాలువను శాశ్వత కట్టడం నిర్మించడంతో ఆ ప్రాంతంలో కొంతమేర మురుగు సమస్య తీరినట్లు అయింది. గ్రామంలో అంతర్గత మురుగు కాలువలు నిర్మించటం శుభపరిణామమే. అయినప్పటికీ ఈ కాలువల్లో నుండి ప్రధాన కాలువ ద్వారా నీరు బయటికి వెళ్లే మార్గాన్ని కూడా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి, పూడికతీత చేపట్టి, ఉన్న ఆక్రమణలు తొలగించి అభివృద్ధి పరచాలని కోరుచున్నారు.



ఐలవరం యాదవ బజారులో మురుగు కాలువ

గృహ నిర్మాణాలకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - బాపట్ల

నివేశన స్థలాలు నూతన గృహాల నిర్మాణాలకు ఈ నెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో ద్వారా సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. 'గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి ప్రజల సొంత గృహ నిర్మాణానికి లేదా గృహం కొనుగోలుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని అన్నారు. సబ్సిడీ రూపంలో లభించే ఈ సహాయం అర్హులైన నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. దరఖాస్తు ప్రక్రియ, అవసరమైన పత్రాలు, అర్హత ప్రమాణాలకు సంబంధించిన పూర్తి వివరాలకు మున్సిపల్ కార్యాలయం, ఎంపిడిఒ కార్యాలయం, సచివాలయాల్లో తెలుసుకోవచ్చని సూచించారు. హౌసింగ్ డిఈ శ్రీనివాసరావు, ఎఈ పాల్గొన్నారు.

చీరాల : నూతన గృహ నిర్మాణ పథకం కోసం వేటపాలెం, చీరాల మండలాల్లో సర్వే కొనసాగుతోంది. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ వివరాలను నమోదు చేస్తున్నారు. ఈనెల 30లోపు ధరకాస్తులు చేసుకోవాలని ఎఇ సుబ్బారావు, శ్రీనివాసరావు తెలిపారు.

'విజన్ బిల్డింగ్' శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ హాలులో 3వరోజు విజన్ బిల్డింగ్‌పై శిక్షణ గురువారంతో ముగిసింది. జాలాది ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సభలో రిసోర్స్ పర్సన్‌గా ఎపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ మాట్లాడారు. ఈ అంశాలపై మండల సమైక్య ఇసి సభ్యులను నాలుగు టీంలుగా చేసి పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, సామాజిక భద్రత, ప్రవర్తనలో మార్పు, ఆస్తుల సృష్టి, సుస్థిరజీవనోపాదులు, సామర్థ్యాల పెంపు ఈ 8 అంశాలపై ఒక ఆదర్శవంతమైన గ్రామానికి ఉండవలసిన మౌలిక సదుపాయాలు, కావాల్సిన నిధులు ఎఎ శాఖల ద్వారా ఏవిధంగా సమాకూర్చుకోవాలో వివరించారు. తధనంతరం శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరచినవారికి సిబ్బంది, ఎంఎస్ఓబిలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కోశాధికారి కట్టా జ్యోతి, సిసిలు హనోక్, రజినీ కుమారి, నరేంద్ర, ఎఫ్‌పిఒ అధ్యక్షురాలు ఝాన్సీ, అకౌంటెంట్ శిరీష పాల్గొన్నారు.

మేదరమెట్ల : మండలంలోని మేదరమెట్ల పంచాయతీ కార్యాలయ ఆవరణలో విలేజ్ థీంపై ఒక్కరోజు శిక్షణ శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ తెలిపారు. ఈ శిక్షణకు ఎమ్మార్పీలు, గ్రీన్ అంబాసిడర్స్, గ్రీన్ గార్డులు హాజరు కావాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ శుభ్రత, మురుగు కాల్వల నిర్వహణ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఆలయాల వద్ద భద్రతా ఏర్పాట్లు

ప్రజాశక్తి - అద్దంకి

కార్తీక మాసం సందర్భంగా దేవాలయాల వద్ద భద్రతా ఏర్పాట్లపై సీఐ ఆరాధ్యులు సుబ్బరాజు సూచనలు చేశారు. మండలంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఇతర కార్యక్రమాల సందర్భంగా దేవాలయాల వద్ద భద్రత సూచనలు అమలు చేయాలని కోరారు. దేవాలయ హుండీలు సక్రమంగా ఏర్పాటు చేసుకోవాలని, అవి భద్రంగా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. హుండీల్లో డబ్బులు ఎప్పటి కప్పుడు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో అక్కడక్కడ హుండీల దొంగతనాలు జరిగినాయని అన్నారు. దేవాలయ ప్రాంగణం సీసీ కెమెరాలతో అమర్చబడి, అవి పనిచేసే స్థితిలో ఉన్నాయో లేదో పరిశీలించి, రికార్డింగ్ జరిగేలా చూడాలని అన్నారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు వాలంటీర్లు, సిబ్బందిని డ్యూటీ చార్ట్ ప్రకారం ఏర్పాటు చేయాలని అన్నారు. అగ్నిమాపక రక్షణ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. దేవాలయ ఆభరణాలు, విలువైన వస్తువులు, హుండీ నగదు వంటివి భద్రత గల ప్రదేశాల్లోనే ఉంచి కట్టుదిట్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా శాంతియుత వాతావరణం నెలకొనే విధంగా తగిన చర్యలు చేపట్టాలని చెప్పారు. దేవాలయంలో భద్రతా ఏర్పాట్లను సమర్థవంతంగా అమలు చేసి, అద్దంకి పోలీసులకు సహకరించాలని కోరారు. ఇలాంటి పరిస్థితులు ఉత్తన్నమైన వెంటనే 9121102167 ఈ నెంబర్‌కు ఫోన్ చేయాలని అన్నారు.



పరామర్శిశిస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి అశోక్‌బాబు

వైసిపి కార్యకర్తలకు 'చింతలపూడి' భరోసా

ప్రజాశక్తి - బల్లికురవ

వైసిపి ఇంచార్జ్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ మండలంలోని వైదన గ్రామంలో గురువారం పర్యటించారు. సమస్యలు ఎదుర్కొన్న ప్రతి కార్యకర్త ఇంటికి వెళ్లి భుజం తట్టి భరోసా ఇచ్చారు. ముందుగా నాగిపోగు యేసుదాసు దశదినకర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న అడ్డగిరి బలరాంను వారి నివాసంలో కలుసుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కె ఆంజనేయులును పరామర్శించారు. వైసిపి సానుభూతి పరురాలు నాగిపోగు దయామణి నివాసానికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆయన వెంట వైసిపి కన్వీనర్ దేవినేని కృష్ణ బాబు ఉన్నారు.

సొంత నిధులతో చిల్లచెట్లు తొలగింపు

ప్రజాశక్తి - కార్మికుడు

మండలములోని నాయుడువారిపాలెం పరిధిలోని పాత మద్రాస్ రోడ్డు వెంబడి ఇరువైపులా చిల్ల చెట్లు బాగా పెరిగిపోయి. ఎదురు వచ్చే వాహనాలు కనపడక ప్రయాణికులు, గ్రామస్థుల రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో నాయుడువారి పాలెం సర్పంచ్ గుమ్మడి సీతా మహాలక్ష్మి, రాంమోహన్ తన సొంత నిధులతో ఈ చిల్ల చెట్లు తొలగింపుకు సిద్ధం చేశారు. జెసిబితో చిల్ల చెట్లు తొలగించి ఇబ్బంది లేకుండా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రోడ్డు వెంబడి చిల్ల చెట్లు పెరిగిపోయి రోడ్డు మీదకు వాలడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నందున శాసన సభ్యులు ఏలూరి సాంబశివ రావు ఆదేశాల మేరకు ఈ పని చేపట్టినట్లు తెలిపారు.

బైకులు ఢీ కొని విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి - చీరాల

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని నలుగురు విద్యార్థులకు గాయాలైన సంఘటన అక్కయ్యపాలెం సమీపంలో జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల్లో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పరీక్షలు ముగిశాఖ రెండు ద్విచక్ర వాహనాలపై నలుగురు విద్యార్థులు తిరిగి ఇంటికి వెళ్లతున్నారు. బైకు రోడ్డు పక్కనే ఉన్న పంట కాలవలోకి దూసుకు వెళ్ళింది. ఈ ఘటనలో నలుగురు గాయపడ్డారు. స్థానికులు 108 వాహనం ద్వారా క్షతగాత్రులను చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. విద్యార్థులు ప్రమాదానికి గురయ్యామని, తమకు ఎలాంటి కేసులు వద్దంటూ పోలీసులు, మీడియాకు కూడా వివరాలు వెల్లడించేందుకు క్షతగాత్రులు, తల్లిదండ్రులు నిరాకరించారు.

పేకాట జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండల కేంద్రమైన ఇంకొల్లులో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ జి సురేష్ చెప్పిన వివరాల ప్రకారం వారి వద్ద రూ.7800 నగదు స్వాధీనం చేసుకున్నారు. పావులూరు రోడ్డు నుంచి పశువుల ఆసుపత్రికి వెళ్లే బజారులోని ఓ వీధిలో పూరి గుడిసెలో గత కొంతకాలంగా పేకాట ఆడుతున్నట్లు తెలుసుకున్న పోలీసులు శిబిరంపై దాడి చేశారు.

నేడు మోదుకూరులో అభినందన సభ

ప్రజాశక్తి - వేమూరు

వైసిపి అధినేత మాజీ సిఎం, వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్య కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 21న మోదుకూరు గ్రామంలో కృతజ్ఞత పూర్వక అభినందన సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

చదవటం అలవాటుగా మార్చుకోవాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ


మాట్లాడుతున్న జేసీ గోపాల కృష్ణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విద్యార్థులు చిన్ననాటి నుంచి పుస్తకాలు చదవటం అలవాటుగా మార్చుకోవాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ తెలిపారు. ఒంగోలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవ వేడుకల ముగింపు సభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ చినిగిన చొక్కా అయినా వేసుకో ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కో అని సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం తెలియజేశారన్నారు. పుస్తకం జ్ఞానాన్ని పెంపొందిస్తుందని, వారంలో ఒక్క రోజైనా గ్రంథాలయాన్ని సందర్శించి ఏదో కార్యక్రమాన్ని అలవర్చు కోవాలన్నారు. పేపర్ చదవడం డ్రాయింగ్ వేయడం వంటి కార్యక్రమాలలో పాల్గొన్ని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సెల్ ఫోన్‌కు దూరంగా ఉండి వార్తా పత్రికలు, పుస్తకాలను చదవాలని సూచించారు. విద్యార్థులు కళలను అభివృద్ధి చేసు కోవాలన్నారు. సంగీతం, నృత్యం, చిత్రలేఖనం వంటివి నేరు ్చకోవాలన్నారు. చదువుకే ప్రాధాన్యత ఇవ్వకుండా కళలను కూడా ప్రోత్సహిస్తూ ముందుకు వెళతూ గమ్యాన్ని చేరుకోవాలన్నారు. పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపు పొందుతుందన్నారు. గ్రంథాలయాల్లో విలువైన పుస్తకాలు ఉంటాయని తెలిపారు. అనంతరం వారోత్సవాలలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వారం రోజులపాటు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జివి.శివారెడ్డి, ఇన్‌ఛార్జి ఉప గ్రంథపాల కులు కె.సంపూర్ణమ్మ ,టసందీప్ అనిల్ ,శివకుమారి, గోవిందమ్మ కార్యాలయ సిబ్బంది శ్యాంసన్, కృష్ణవేణి ,మదుల్ కుమార్ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

నగర వనాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి : ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరిలోని నగర వనాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అటవీ శాఖ అధికారులకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచించారు. కనిగిరి–కంభం రహదారిలోని అటవీ శాఖ నగర వనంలో అటవీశాఖ ఆధ్వర్యంలో గురువారం కార్తీక వన భోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరవనం అభివద్ధికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయించేందుకు కషి చేస్తానన్నారు. కనిగిరి ప్రాంత ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల ప్రజలు కూడా ఇక్కడ సేదతీరేలా మానసిక ఆనందాన్ని పొందేలా నగర వనాన్ని అభివద్ధి చేయాలన్నారు. రకరకాల పండ్లు, పుష్ప జాతికి చెందిన మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారి శ్రీనివాసరావు, కనిగిరి రేంజ్ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, కనిగిరి మున్సిపల్ కమిషనర్ కష్ణమోహన్ రెడ్డి, తహశీల్దారు జయలక్ష్మి, విద్యుత్ శాఖ ఇఇ ఉమాకాంత్, ఎస్ఐ తుళ్లూరి శ్రీరామ్, టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, నాయకులు నారపురెడ్డి వెంకటరెడ్డి, బి.ప్రసాద్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ

బూటకపు ఎన్‌కౌంటర్లపై

న్యాయ విచారణ జరిపించాలి

సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

దేశవ్యాప్తంగా జరుగుతున్న బూటకపు ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి నేతత్వంలో న్యాయ విచారణ జరపించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకష్ణ డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రామరాజ్యం పేరుతో రాక్షస పాలన సాగిస్తుందని విమర్శించారు. ప్రతిరోజూ నక్సలైట్ల పేరుతో గిరిజనులను ఎన్‌కౌంటర్ చేయడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు చర్చలకు సిద్ధమని నక్సలైట్లు ప్రకటిస్తుంటే, మరోవైపు కేంద్ర ప్రభుత్వం హింసను కొనసాగించడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని ధ్వజమెత్తారు.ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి హంతక ప్రభుత్వాన్ని నడుపుతున్నారని విమర్శించారు. ఈ పరిస్థితులను దేశ ప్రజలంతా తప్పకుండా ప్రతిఘటించాలని కోరారు. కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు ఎన్‌కౌంటర్‌ను ఖండించే వారిపై కేసులు పెడతాం అన్నట్లుగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం నక్సలైట్లను ఏరివేసే ప్రభుత్వం, రేపు కమ్యూనిస్టులు, తరువాత లౌకికవాదులు, ప్రజాస్వామ్యవాదులపై కూడా దాడులకు పాల్పడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.ప్రజాస్వామ్యవాదులందరూ గళం విప్పి ప్రభుత్వ చర్యలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. బూటకపు ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జి చేత పూర్తి స్థాయి న్యాయ విచారణ జరిపించడమే పరిష్కార మార్గమని రామకష్ణ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ, ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరాం శ్రీనివాసులు, ఇన్సాఫ్ రాష్ట్ర నాయకుడు సలార్ పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని..

భవన నిర్మాణ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం వసూలు చేసిన వేల కోట్ల రూపాయల సెస్సును కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయకుండా సూపర్ సిక్స్ పథకాలకు మళ్లించాలనే కుట్రతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డును పునరుద్ధరించకుండా మోస పూరితంగా వ్యవహరిస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, భవన నిర్మాణ కార్మిక సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎం. రమేష్ తీవ్రంగా విమర్శించారు. సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ కార్మికుల యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు ఎన్. రామారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం సంక్షేమ బోర్డు పథకాలను నిలిపివేసి భవన నిర్మాణ కార్మికు లకు అన్యాయం చేసిందన్నారు. ప్రభుత్వ కూటమి ప్రభుత్వం కూడా అదే విధానాలను కొనసాగిస్తుందని మండిపడ్డారు. గతంలో వైసిపి, తెలుగుదేశం ప్రభుత్వాలు రూ.1800 కోట్లు ప్రభుత్వ పథకాలకు మళ్లించిన విషయాన్ని ఈ సందర్భంగా రమేష్ గుర్తు చేశారు. సంక్షేమ బోర్డు సక్రమంగా పనిచేసిన కాలంలో ప్రమాద మరణానికి రూ. 5 లక్షలు, సహజ మరణానికి రూ.2 లక్షలు, గర్భిణీ ప్రసూతి సాయంగా రూ. 20,000, కార్మికుల కుమార్తెల పెళ్లికి రూ.20,000, అమలు అయ్యేవని తెలిపారు. వైఎస్‌ఆర్ ప్రభుత్వం విడుదల చేసిన 1214 మెమోతో ఈ పథకాలు అన్ని ఆగిపోయినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక ఇస్తామన్న హామీతో కార్మిక అధికారంలోకి వచ్చాక ఇసుక ధరలను అదుపు చేయ లేదన్నారు. జిల్లాలో టన్ను ఇసుకను రూ.1200 అమ్ముకుంటూ, వాగు పరివాహక ప్రాంతాల నుంచి ప్రజలు ఇసుక తెచ్చుకునేందుకు ఇసుక మాఫియా అడ్డుకట్ట వేసుందని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించాలన్నారు. 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రూ.9000 పెన్షను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఒ బి. చినఓబులేసును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లాకార్యదర్శి జి. రమేష్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్‌కె. హుస్సేన్, శ్రీను, ఎస్‌కె.నాగూర్, భానుమూర్తి, ఎస్‌కె. సుబానీ పాల్గొన్నారు.



ఒంగోలులో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, కార్మికులు

మార్కాపురం: భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల క్షేమం కోసం సంక్షేమ బోర్డును తక్షణమే ప్రారంభించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం.రఫి డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు, ఉచిత ఇసుక పేరుతో అక్రమ వసూళ్లు అరికట్టాలని కోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎపి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.రోశయ్య అధ్యక్షతన గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రఫి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు భవన నిర్మాణ కార్మికులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ఆ తరువాత భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో మీనవేషాలు లెక్కిస్తుందన్నారు. మార్కాపురంలో ఉచిత ఇసుక ఊసే లేదన్నారు. ఎక్కువ ధరతో కొనాల్సిన పరిస్థితి ఉందన్నారు. సిఎం చంద్రబాబుకు సైతం ఈ విషయం తెలిసినా దోచుకోనివ్వండిలే అన్నట్లుగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఉచిత ఇసుక పేరుతోదందా కొనసాగుతుందన్నారు. కూటమి పెద్దలు పెద్ద ఎత్తున ఇసుక ద్వారా ఖజానా నింపుకుంటున్నారు. భవన నిర్మాణదారులకు వ్యయం భారం కావడంతో పనులు మందగించాయన్నారు. కార్మికులకు ఉపాధి తగ్గుతుందన్నారు. కూటమి నేతల వ్యవహారాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. సిఎం చంద్రబాబు కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి లేరన్నారు. ఏడాదిన్నర కాలం దాటినా అతీగతి లేదన్నారు. కార్మికుల సంక్షేమానికి ఒక్క చిన్న పని చేయలేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలన్నారు. ఉచిత ఇసుకను ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవనిర్మాణ కార్మికులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తొలుత గాంధీ పార్కు నుంచి ప్రదర్శనగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవీంద్రారెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.అన్వర్, భవనిర్మాణ కార్మిక సంఘం నాయకుడు టి.ఆవులయ్య, సిఐటియు పట్టణ కన్వీనర్ పి.రూబెన్, కెవిపిఎస్ నాయకులు జె. రాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుబ్బారాయుడు, చెన్నకేశవులు, వై. సింగరయ్య, డి థామస్, షేక్ ఖాజావలి, జెర్మియా, బి. నర్సింహులు, జే.ఆబెల్, శ్రీను, భవనిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



మార్కాపురంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, కార్మికులు